వ్యవసాయ విద్యుత్తు లైన్ల వైరు చోరీ



నవతెలంగాణ-వేములపల్లి

వ్యవసాయ విద్యుత్ లైన్ల వైరు చోరీ జరిగిన సంఘటన మండలంలోని కామేపల్లి శివారు సమీపంలో బుధవారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే రావులపెంట గ్రామానికి చెందిన రైతులు అనంతుల పెద్ద నరసయ్య, అనంతుల పుల్లయ్య ,దూబని లింగయ్య ల విద్యుత్ మోటార్లకు ఏర్పాటుచేసిన 15 విద్యుత్తు స్తంభాలకు ఉన్న 900 మీటర్ల బంచుడ్ కేబుల్ వైర్లను దొంగిలించారు. ఖరీఫ్ కాలం ఆసన్నమైన సమయంలో విద్యుత్తు లైన్ల వైర్లను చోరీ చేయడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు .వెంటనే దొంగిలించిన వారిని గుర్తించాలని ,లేదా విద్యుత్ శాఖ అధికారులు కొత్తవైర్లను ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. ఈ విషయమై మండల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.

1

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ

గురువారం | జూన్ 27, 2024 | www.navatelangana.com

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత : ఏడీఈ

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఈనెల 27న గురువారం మిర్యాలగూడ పట్టణంలోని మున్సిపాలిటీ మొత్తం, మండలంలోని కొత్తగూడెం, నందిపాడు, బి.అన్నారం, వెంకటాద్రిపాలెం, ఉట్లపల్లి సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏడీఈ కోడి రెక్క రవికుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మిర్యాలగూడ 220 కెవి సబ్ స్టేషన్ లో మరమత్తుల కారణంగా గురువారం ఉదయం ఏడు గంటల నుండి 11 గంటల వరకు 33 కెవి ఫీడర్ కు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. ఈ అంతరాయానికి గృహ, వాణిజ్య, పరిశ్రమ విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

నల్గొండను మాదక ద్రవ్యాల రహిత జిల్లాగా మార్చాలి

- కలెక్టర్ సి.నారాయణ రెడ్డి
- మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవ ర్యాలీ



నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

నల్గొండ జిల్లాను మాదకద్రవ్యాల రహిత జిల్లాగా తీర్చిదిద్దడంలో అందరి సహకారం అవసరమని జిల్లా కలెక్టర్ సి .నారాయణ రెడ్డి అన్నారు. ప్రపంచ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా బుధవారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నల్గొండ పట్టణంలో మాదకద్రవ్యాలకు యువత బానిసై జీవితాలను కోల్పోతున్న తరుణంలో మాదక ద్రవ్యాలను తీసుకోవడం వల్ల జరిగే నష్టాలు, వాటి బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని ఎన్జీ కళాశాల నుండి క్లాక్ టవర్ వరకు ఏర్పాటు చేసిన ఈ ర్యాలీని కలెక్టర్ సి. నారాయణ రెడ్డి, జిల్లా ఎస్ పి శరత్ చంద్ర పవార్ జెండా ఊపి ప్రారంభించారు. ప్రభుత్వ ప్రైవేట్ విద్యా సంస్థల విద్యార్థులు, లైన్స్ క్లబ్, వాకర్స్ అసోసియేషన్, డాక్టర్స్ అసోసియేషన్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, 12 బెటాలియన్ పోలీసులు, పీఈటీ అసోసియేషన్ సభ్యులతోపాటు, నల్గొండ పట్టణ పుర ప్రముఖులు, జిల్లా పరిషత్, ఐసీడీఎస్, డీఆర్డీఏ, గిరిజన అభివృద్ధి శాఖ లకు చెందిన అధికారులు, సిబ్బందితో నిర్వహించిన ఈ ర్యాలీ నిర్వహించారు. అనంతరం క్లాక్ టవర్ వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ మనిషి జీవితంలో 15 నుండి 35ఏండ్లలోపు వయసు చాలా ముఖ్యమైనదని, జీవితాన్ని మలుచుకునే ఈ వయస్సులో మాదకద్రవ్యాలకు బానిస కావటం వల్ల జీవితం నాశనం అవుతుందన్నారు. ఆలోచన మందగించే ఏదైనా విషంతో సమానమని, అందువల్ల ఎట్టి పరిస్థితుల్లో యువత మాదకద్రవ్యాలకు అలవాటు కావద్దని, ఒకవేళ వాటికి బానిస అవుతే జీవితానికి అర్థమే ఉండదని అన్నారు. ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ యువత మాదక ద్రవ్యాలకు బానిసై జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, మదకద్రవ్యాల అమ్మకం, రవాణా, వాటి మూలాలు ఎక్కడున్నాయనే వాటి పైన ఉక్కు పాదం మోపుతామన్నారు. మాదకద్రవ్యాలు అమ్మిన, సప్లై చేసిన ఆరు నెలల నుంచి సంవత్సరం వరకు జైలు శిక్ష ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రెటరీ దీప్తి, విశ్రాంత ఐ ఏ ఎస్ అధికారి చోల్లేటి ప్రభాకర్, జెడ్పి సీఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి, డిఆర్డిఏ పిడి నాగిరెడ్డి, గిరిజన అభివృద్ధి శాఖ అధికారి రాజ్ కుమార్, ఐసిడిఎస్ పిడి సక్కుబాయి, నల్గొండ డిఎస్పి శివరాం రెడ్డి, ఇండియన్ రెడ్ క్రాస్ చైర్మన్ అమరెందర్ రెడ్డి, లయన్స్ క్లబ్ చైర్మన్ కె.వి.ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ ,అవుట్‌సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేయాలి

- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి



నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

రాష్ట్ర వ్యాప్తంగా కార్పొరేషన్లు, మున్సిపాలిటీలలో వివిధ విభాగాలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ కార్మికులను వెంటనే రెగ్యులర్ చేయాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం తెలంగాణ మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నల్లగొండ జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వీరారెడ్డి మాట్లాడుతూ జీవో నెంబర్ 1037 లో ప్రతిపాదించిన మున్సిపాలిటీలలో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ సేవలను థర్డ్ పార్టీ కి అప్పజెప్పాలనే నిర్ణయాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం పని చేస్తున్న కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్, ఎన్ఎంఆర్ ఫిక్స్ పే కార్మికులను పర్మినెంట్ చేయాలని ఆలోపు ఆంధ్ర ప్రదేశ్ మున్సిపల్ కార్మికులకు చెల్లిస్తున్నట్లుగా తెలంగాణలో కూడా 21వేల వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. పారిశుధ్య సేవలో ప్రయివేటీకరణ చర్యలు ఉపసంహరించుకోవాలని, రామ్కీ తదితర ప్రయివేటు సంస్థలతో చేసుకున్న ఒప్పందాలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రమాదాల్లో మరణిస్తున్న కార్మికులకు 25 లక్షల ఇన్సూరెన్స్ పథకాన్ని ప్రవేశపెట్టాలని, దహన సంస్కారాలకు రూ.30 వేల ఇవ్వాలని, అనారోగ్యం,రిటైర్మెంట్ అయిన కార్మికుడికి ఐదు లక్షలు ఇవ్వాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శులు దండెంపల్లి సత్తయ్య, నల్ల వెంకటయ్య, ఆ యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గుండమల్ల శ్రీనివాస్, నల్లగొండ, చిట్యాల, చండూర్, దేవరకొండ, అనుముల పట్టణ మున్సిపల్ కమిటీల అధ్యక్ష కార్యదర్శులు పెరిక కృష్ణ, కత్తుల సైదులు, యేసు, తారమ్మ ,కొత్తపల్లి జంగయ్య ఎస్కే జానీ, నరసింహ, వెంకట్ రెడ్డి, నరసమ్మ, శోభ, చంద్రమ్మ,సైదమ్మ, పద్మ, నాగరాజు, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

దేశంలో కులం నిర్మూలన జరగాలి

- కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్కైలాబ్ బాబు



నవతెలంగాణ-నల్లగొండ

సమాజంలో నిచ్చెన మెట్ల వ్యవస్థ నిమ్న జాతులను అణిచివేయుటకు ఆయుధంగా ఉన్న మనుధర్మ శాస్త్రం కుల సమస్య దేశంలో నిర్మూలన జరగాల్సిన అవసరం ఎంతైనా ఉందని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తపెట్ల స్కైలాబ్ బాబు అన్నారు. ఆ సంఘం నల్లగొండ జిల్లా స్థాయి సామాజిక శిక్షణా తరగతులు రెండు రోజులు నిర్వహిస్తున్నారు. మొదటి రోజు బుధవారం జిల్లాకేంద్రంలోని ఎంవీఎన్ ట్రస్ట్ భవనంలో నిర్వహించిన శిక్షణా తరగతుల్లో పాల్గొని ప్రారంభోపన్యాసం చేశారు. దేశంలో 6486 కులాలు 28 వేల ఉపకులాలు ఉన్నాయన్నారు. తరతరాలుగా మనస్మృతి ,మనుధర్మ శాస్త్రం ఆధారంగా మనిషిని మనిషిగా చూసే పరిస్థితి లేదన్నారు. కులం పేరా దాడులు దౌర్జన్యాలు పెరిగిపోయాయని ముఖ్యంగా కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి భారత రాజ్యాంగాన్ని తొలగిస్తామని మన ధర్మ శాస్త్రాన్ని తీసుకొస్తామని చెబుతూనే దళిత గిరిజన ప్రజల పైన దాడులు చేసి హత్యలు, అత్యాచారాలు చేసిన వాళ్లను దండలేసి ఊరేగింపులు చేయడం అంటే ఎంత కులోన్మాద భావజాలం గల ఆర్ఎస్ఎస్ మూలాలేనని అన్నారు. నేడు విద్య వైద్యం పేదలకు అందడం లేదని సంక్షేమ రంగాలపైన బడ్జెట్ కేటాయింపులు చేయడం లేదని విమర్శించారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగ పలాలను ప్రతి పౌరుడు అందుకునే నిజమైన రోజు రావాలంటే దేశంలో కుల వ్యవస్థ నిర్మూలించబడాలన్నారు. కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున మాట్లాడుతూ రాష్ట్రంలో దళితులకు ఇచ్చిన హామీలు రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు. దళిత బంధు ఇండ్లు ఇండ్ల స్థలాలు విదేశీ విద్యా నిధి పథకం, ప్రయివేటు రంగంలో రిజర్వేషన్లు అమలు చేయాలని కోరారు. సంక్షేమ హాస్టల్ సమస్యలు, పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. . హాస్టల్ సమస్యలపై జిల్లా వ్యాప్తంగా సర్వేలు నిర్వహించి సమస్యల పరిష్కారానికి ఉద్యమాల నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం సుభాష్ విగ్రహం దగ్గర కేవీపీఎస్ జెండాను రాష్ట్ర కార్యదర్శి స్కైలాబ్ బాబు ఆవిష్కరించారు. ఈ క్లాసులకు ప్రిన్సిపాల్‌గా ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీను వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు పరుశరాములు, జిల్లా సహాయ కార్యదర్శి బొట్టు శివకుమార్ ,బొల్లు రవీందర్ ,పెరికే విజయకుమార్ ,ఒంటెపాక కృష్ణ, జిల్లా కమిటీ సభ్యులు దంతాల నాగార్జున, బొడ్డు బాబురావు, చిలుముల రామస్వామి, దండు రవికుమార్, దేవయ్య, తక్కెళ్లపల్లి శ్యామ్, మల్లయ్య లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



మిర్యాలగూడలో నాలుగు ఫ్లైఓవర్స్ నిర్మాణం

- ఎమ్మెల్యే బీఎల్ఆర్



నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ నియోజకవర్గంలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు త్వరలో నాలుగు ఫ్లై ఓవర్లు నిర్మించనున్నట్టు శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి తెలిపారు. బుధవారం అర్ అండ్ బి, రేవిన్యూ, మున్సిపాల్ అధికారులతో కలిసి బైపాస్ రోడ్డును పరిశీలించారు. అనంతరం క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఆర్ అండ్ బి శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ని వివరించగా సానుకూలంగా స్పందించి నియోజకవర్గంలో ప్రమాదాలు జరుగు నాలుగు ప్రమాదకరమైన జంక్షన్స్ ఫ్లై ఓవర్ నిర్మించేందుకు అనుమతి ఇచ్చారని తెలిపారు. వేములపల్లి క్యాంప్ నందు ప్రజలు రోడ్డు దాటేందుకు ఇబ్బంది పడుతున్నారని, ప్రమాదాలు జరుగుతున్నాయని గుర్తించి అక్కడ అండర్ గ్రౌండ్ పాసేజ్ నిర్మాణం చేయాలని నిర్ణయించామన్నారు. అలాగే మిర్యాలగూడ పట్టణంలోని ప్రవేశించే ప్రధాన రహదారి వై జంక్షన్ వద్ద, నదిపాడు బైపాస్, చింతపల్లి బైపాస్, ఇదులగూడ బైపాస్ ల వద్ద ఫ్లైఓవర్ నిర్మాణం చేయాలని నిర్ణయించినట్టు తెలిపారు. కోరిన వెంటనే స్పందించిన ఆర్అండ్‌బి మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్అండ్‌బి ఈ ఎన్ సి నేషనల్ హై వే అధికారి మధుసూదన్ రెడ్డి, ఆర్డీఓ శ్రీనివాస్ రావు, డిఎస్పీ రాజా శేఖర్ రాజు, తహాసిల్దార్ హరి బాబు, మున్సిపాల్ కమిషనర్ యూసుఫ్ అధికారులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

రైతులకు అందుబాటులో ...

బత్తాయి, నిమ్మ మొక్కలు



నవతెలంగాణ-కొండమల్లేపల్లి

పండ్ల తోటలను సాగు చేసే రైతులకు కొండమల్లేపల్లి మండలం చిన్న అడిశర్లపల్లి ఉద్యాన పరిశోధన కేంద్రంలో రైతులకు బత్తాయి, నిమ్మ పండ్ల మొక్కలు అందుబాటులో ఉన్నట్లు ఉద్యాన పరిశోధకులు డాక్టర్. రాజా గౌడ్, జ్యోతి తెలిపారు. బుధవారం నవ తెలంగాణతో వారు మాట్లాడుతూ పండ్ల మొక్కలు సాగు చేసుకునే ఆసక్తి గల రైతులందరూ కూడా ఉద్యాన పరిశోధన కేంద్రానికి వచ్చి మొక్కల కోసం రికార్డులో రైతులు తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. కేంద్రంలో నాణ్యతతో కూడినటువంటి సాత్పుడి రంగాపూర్ నిమ్మ అంటూ కట్టినటువంటి బత్తాయి ముక్కలు 5000 మరికొన్ని మొక్కలు అంటూ దశలో ఉన్నాయని ఒక్కో మొక్క ఖరీదు 110 రూపాయలు, నిమ్మ రకాలైనటువంటి పొట్లూరి సెలక్షన్, బాలాజీ నిమ్మ వంటి రకాలు నారుదశలో ఉన్నాయని వీటిని నాటేందుకు మరో ఐదు నెలలు సమయం పడుతున్నట్లు వారు తెలిపారు. ఒక్కో నిమ్మ మొక్క ఖరీదు ?50 రూపాయలు ఉంటుందని ముందస్తు ఎవరైతే రైతులు మొక్కల కోసం రికార్డులో పేరు నమోదు చేసుకుంటారో అలాంటి రైతులకే ముందస్తు మొక్కలు సరఫరా చేయడం జరుగుతుందని. రెండు తెలుగు రాష్ట్రాల నలుమూలల నుంచి సహితం రైతులు బత్తాయి నిమ్మ మొక్కల కోసం కొండమల్లేపల్లి ఉద్యాన పరిశోధన కేంద్రం నుండి మొక్కలు తీసుకు వెళుతున్నారని అన్నారు. రైతులు ప్రైవేట్ నర్సరీల దళారుల మాయ మాటలు నమ్మి దూర ప్రాంతాలకు వెళ్లి నాణ్యత లేనటువంటి మొక్కలను తీసుకువచ్చి దిగబడులేక నష్టపోవద్దని తెలిపారు.

హత్య కేసులో నిందితుని అరెస్టు

- వివరాలు వెల్లడించిన డీఎస్పీ

నవతెలంగాణ-మిర్యాలగూడ

వ్యక్తిని దారుణంగా హత్య చేసి పూడ్చిపెట్టిన కేసులో నిందితుని అరెస్టు చేసి కోర్టుకు రిమాండ్ చేసినట్లు మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్ రాజు తెలిపారు. బుధవారం సాయంత్రం డీఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. నాగార్జునసాగర్‌లో ఆక్స్‌ఫర్డ్ స్కూల్ నిర్మాణంలో భాగంగా హిల్ కాలనీకి చెందిన సయ్యద్ రెహమాన్ (35) ఎలక్ట్రిషన్‌గా పని చేస్తూ పాఠశాల ఆవరణలోనే ఉంటున్నాడు. తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రి మండలం ఇన్నిస్ పేటకు చెందిన సిరాపు నాగ బాల శివసాయి రెడ్డి పాఠశాలలో ఈ నెల 23న పెయింటింగ్ కోసం పనికి వచ్చాడు. అదే రోజు రాత్రి పది గంటల సమయంలో శివసాయి రెడ్డి పెయింటింగ్ పనుల కోసం వచ్చి రెహమాన్‌తో గొడవ పడ్డాడు. ఇద్దరి మధ్య గొడవ తీవ్రస్థాయికి రావడంతో డ్రిల్లింగ్ మిషన్ బిట్టుతో రెహమాన్ కుడికంతపై గట్టిగా కొట్టి తీవ్రంగా గాయపరిచాడు. దీంతో రెహమాన్ అక్కడక్కడే మృతి చెందాడు. వెంటనే మృతదేహాన్ని పక్కనే ఉన్న ప్లాస్టిక్ బ్యాగులో కట్టి పాఠశాల ఆవరణలో గుంత తీసి పూడ్చి పెట్టాడు. విషయం తెలవనట్లుగా అక్కడి నుంచి వెళ్లిపోయాడు. 24న పాఠశాల ఆవరణలో రక్తం కనిపించడంతోపాటు ఇద్దరు వ్యక్తులు కనిపించకపోవడంతో మిస్సింగ్ కేసుగా నమోదు చేశారు. అనంతరం పాఠశాల ఆవరణలో రెహమాన్ మృతదేహం లభించడంతో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు విజయపురి టౌన్ పోలీసులు మూడు బృందాలుగా విడిపోయి నిందితుని కోసం గాలింపు చర్యలు చేపట్టారు. అందులో భాగంగా బుధవారం పెద్దవూర సమీపంలోని వై జంక్షన్ వద్ద శివసాయి రెడ్డి ఉన్నట్లు తెలుసుకున్న పోలీసులు అరెస్ట్ చేసి, విచారించగా నేరం అంగీకరించినట్లు తెలిపారు. ఎలాంటి ఆధారాలు లేకపోవడంతో పాటు నిందితుడి అడ్రస్ తెలియక పోయినప్పటికీ 24 గంటల్లోనే కేసులు ఛేదించిన నాగార్జునసాగర్ సిఐ బీసన్న, హాలియా సీఐ జనార్ధన్, విజయపురి టౌన్ ఎస్సై సంపత్, పెదవుర ఎస్సై వీరబాబు, తిరుమలగిరి ఎస్ఐ నారాయణరెడ్డి, కానిస్టేబుళ్లు గురునాథం, హరిలాల్, హోంగార్డు శ్రీకాంత్ లను ఎస్పీ శరత్ చంద్ర, డి.ఎస్.పి రాజశేఖర్ రాజులు అభినందించారు.

పెండింగ్ స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్



నవతెలంగాణ-మిర్యాలగూడ

పెండింగ్ స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్ డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో డివిజన్ కమిటీ సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం 7600 కోట్ల స్కాలర్‌షిప్, ఫీజు రీయాంబర్స్‌మెంట్ బకాయి పెట్టిందన్నారు. వాటిపై ఆధారపడి పేద విద్యార్థులు ఎస్టీ, ఎస్సీ బీసీ మైనార్టీ వర్గాలకు చెందిన విద్యార్థులు మాత్రమే చదువుతుంటారన్నారు. " స్కాలర్‌షిప్ రాకపోవడం వల్ల కళాశాల యజమాన్యాలు సర్టిఫికెట్లు ఇవ్వపోవటంతో పై చదువులకు ఆటంకం కలుగుతుందన్నారు. ఇప్పటికైనా నూతన రాష్ట్ర ప్రభుత్వం పేద విద్యార్థుల పట్ల చొరవ చూపి వెంటనే బకాయిలో ఉన్న పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఆ సంఘం మిర్యాలగూడ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు కుర్ర సైదా నాయక్ జగన్ దామచర్ల మండల కార్యదర్శి వీరన్న టౌన్ కార్యదర్శి నుమాన్, సంపత్, తరుణ్, సిపాయి, శివ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పుస్తెలతాడు చోరీ

నవతెలంగాణ- చింతపల్లి

మహిళ మెడ నుండి నాలుగు తులాల పుస్తెలతాడును గుర్తుతెలియని వ్యక్తి చోరీ చేసిన సంఘటన బుధవారం మండలంలోని కురుమేడు గ్రామంలో జరిగింది. ఎస్ఐ బి.యాదయ్య తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన కుర్మేడు గోరేటి బక్కమ్మ ఊరి శివారులో వున్న విరాట్ నగర్ కాలనీ వద్ద గల తన వ్యవసాయ పొలంలో నాటిన ప్రత్తి గింజలు మొలకెత్తినవా? లేదా? అని చూసి రావడం కోసం వెళ్లింది. తిరిగి తన ఇంటికి హైవేరోడ్డు ఎక్కి వస్తుండగా, అదే సమయంలో , విరాట్ నగర్ కాలనీ సమీపంలో ఇద్దరు వ్యక్తులు బైకు పైన ఆమె వద్దకు వచ్చి, 'ఇది ఏ ఊరు పెద్దమ్మ"? అని అడుగుతూ ఆమె మెడలో ఉన్న సుమారు 4 తులాల బంగారు పుస్తెల తాడును లాక్కొని పారిపోయారు. బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

మిర్యాలగూడను డ్రగ్స్‌రహిత నియోజకవర్గంగా తీర్చిదిద్దుతాం

- ఎమ్మెల్యే బీఎల్ ఆర్



నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ నియోజవర్గాన్ని డ్రగ్స్ గంజాయి రహిత నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా బుధవారం పట్టణంలో డ్రగ్స్, గంజాయి రహిత నిర్మూలన ర్యాలీ నిర్వహించారు అనంతరం టూ టౌన్ పోలీస్ స్టేషన్ వద్ద వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక తెలంగాణ రాష్ట్రాన్ని డ్రగ్స్ రహిత రాష్ట్రంగా ఏర్పాటు చేసేందుకు కఠిన చర్యలు తీసుకుంటుందన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో గత కొద్ది సంవత్సరాలుగా గంజాయి, డ్రగ్స్ లాంటి మాదకా ద్రవ్యల వ్యసనాలకు ఎంతో మంది యువత బానిసలుగా మారి వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గంజాయి, డ్రగ్స్‌ను పూర్తిగా నిర్మూలన చేసేందుకు పోలీస్ సిబ్బంది కూడా సీక్రెట్ సెర్చింగ్ చేస్తూ దాదాపు ఈ రెండు నెలల లోనే ఎంతో మంది డ్రగ్స్, గంజాయి వ్యాపారం చేసే వారిని, సేవించే వారిని పట్టుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ రాజా శేఖర్ రాజు, సిఐ లు సుధాకర్, నాగార్జున, వీరబాబు, ఎస్ఐలు రాంబాబు, కృష్ణయ్య, శీను నాయక్, నరేశ్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

కేఎస్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో ...

మానవాళికి శత్రువులు మత్తు పదార్థాలు అని మాదకద్రవ్యాలను తరిమివేసి ఆరోగ్య సమాజాన్ని నిర్మించాలని కేఎస్ఎమ్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బిక్షమయ్య కోరారు. మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవ సందర్భంగా బుధవారం ఆ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్, టు, ఎన్‌సీసీ ఆధ్వర్యంలో ప్లే కార్డులతో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్తు పదార్థాలైన గంజాయి, నల్లమందు, కొకైన్, హెరాయిన్ ,బ్రౌన్ షుగర్ లాంటి మత్తు పదార్థాలు ఉపయోగించి యువత అనారోగ్యం పాలవుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో అకడమిక్ కో ఆర్డినేటర్ టి. వెంకట రమణ, ఐ క్యూ ఏసి కో ఆర్డినేటర్ ఈ రామి రెడ్డి,ఉమెన్ ఎంపవర్ మెంట్ సెల్ కన్వీనర్ సునంద ,ఎన్ ఎస్ ఎస్ యూనిట్ వన్, టు ప్రోగ్రామ్ ఆఫీసర్స్ యన్ కోటయ్య, జె.నరేందర్ రెడ్డి, ఎన్‌సీసీ కేర్ టేకర్ శ్రీను,ఫిజికల్ డైరక్టర్ ఫ్రాన్సిస్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దవూర : నేటి యువత డ్రగ్స్, మాదక ద్రవ్యాలకు బానిసలై విలువైన జీవితాన్ని కోల్పోతున్నారని ఎస్ఐ వీరబాబు అన్నారు. బుధవారం డ్రగ్స్, మారక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా కు వ్యతిరేక అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా మండలం కేంద్రంలో కస్తూరిబా గాంధీ బాలికలు, యూత్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించి మత్తు, మాదక ధ్రవ్యాల నిషేధం పై అవగాహన కల్పించారు. జన్మనిచ్చిన తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా యువత నడుచుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, విద్యార్థులు, యువకులు పాల్గొన్నారు.

చిట్యాలటౌన్ : మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం చిట్యాల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు విద్యార్థిని, విద్యార్థులతో మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవ ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు . ఈ సందర్భంగా నార్కట్ పల్లి సీఐ కే నాగరాజు ,చిట్యాల ఎస్సై డి సైదాబాద్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు మాదకద్రవ్యాలు వాడడంతో జరిగే నష్టాలను వివరించారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా దుర్వినియోగంపై జరుగుతున్న పోరాటంలో అందరూ భాగస్వాములు కావాలని వాటి వల్ల జరిగే దుష్పరిణామాలను విద్యార్థులకు క్షుణ్ణంగా వివరించారు . డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా సాగుతున్న పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరుతూ విద్యార్థిని ,విద్యార్థులు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయుల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయులు గోగికార్ మాధవి ,చిట్యాల మండల తహసిల్దార్ జి కృష్ణ, ఎంపీడీవో ఎస్సీ జయలక్ష్మి , నార్కట్ పల్లి సీఐ కె నాగరాజు , మండల విద్యాశాఖ అధికారి నరసింహ తదితరులు పాల్గొన్నారు .

నకిరేకల్ : నేటి యువత డ్రగ్స్ మాదకద్రవ్యాలకు బానిసలై తమ విలువైన జీవితాన్ని కోల్పోతున్నారని నకరేకల్ సిఐ రాజశేఖర్ ఎక్సైజ్ సిఐ మల్లయ్య పేర్కొన్నారు బుధవారం పట్టణంలో డ్రగ్స్, మాదక ద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది విద్యార్థులు యువకులు వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి : నిజ జీవితంలో మాదక ద్రవ్యాల వినియోగంవినాశనానికి నాంది అని ఎం జి యూనివర్సిటీ రిజిస్టర్ ప్రొఫెసర్ అల్వాల రవి , పేర్కొన్నారు.ఇంటర్నేషనల్ డే ఎగైనెస్ట్ డ్రగ్ అబ్యూజింగ్ అండ్ ఇలిసెట్ ట్రాఫికింగ్ లో భాగంగా బుధవారం మహాత్మా గాంధీ యూనివర్సిటీలో సైన్స్ కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ యూనిట్-2,3,4 ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ పి.శ్రీనివాస్ జి.సుధాకర్, బి.వీరస్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాదకద్రవ్యాల యొక్క వినియోగం పైన యువత యొక్క ఆకర్షణ, యువతలో ఏర్పడే దుష్పరిణామాలు, పర్యావసణాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో. ఎన్ఎస్ఎ ప్రోగ్రాం కోఆర్డినేటర్ మద్దిలేటి పసుపుల , సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.ప్రేమ్ సాగర్ యూనివర్సిటీ అధ్యాపకులు పాల్గొన్నారు.

తిరుమలగిరి సాగర్ : నేటి యువత డ్రగ్స్, మాదక ద్రవ్యాలకు బానిసలై విలువైన జీవితాన్ని కోల్పోతున్నారని ఎస్ఐ నారాయణ రెడ్డి అన్నారు. బుధవారం డ్రగ్స్, మారక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా కు వ్యతిరేక అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా మండలం కేంద్రం లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు, యూత్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించి మత్తు, మాదక ధ్రవ్యాల నిషేధం పై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గంజాయిలో ఉండే టెట్రా హైడ్రోకెనబినాయిడ్ (టీహెచ్సీ) అనే రసాయనం వ్యక్తులను దానికి బానిసలుగా మారుస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయులు, పోలీసు సిబ్బంది ఏఎస్ఐ బిక్షమయ్య, ప్రశాంత్, హేమంత్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి



నవతెలంగాణ-మఠంపల్లి

జులై 1న లంబాడ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో హైద్రాబాద్ రవీంద్రభారతిలో నిర్వహించే గోర్ బంజారా జాతీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బానోతు నాగేశ్వరరావు నాయక్ గిరిజన విద్యార్థులకు పిలుపునిచ్చారు. రేపు జరగబోయే జాతీయ సమ్మేళ నంలో గోర్ బోలిని రాజ్యాంగంలోని 8 షెడ్యులో చేర్చాలనే డిమాండ్‌తో బెల్లయ్య నాయక్ అధ్వరంలో మరో ఉద్యమానికి శ్రీకారం చుట్టబోతున్నామన్నారు. ప్రజలు, విద్యార్థులు, ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భూక్య రవి నాయక్, విజేందర్, గిరీష్ నాయక్, చందర్, గణేష్, కిషన్, రాజు పాల్గొన్నారు.

మురికి కూపంగా పాఠశాల



నవతెలంగాణ-చివ్వెంల

ప్రభుత్వం పాఠశాల ఆవరణ బురదనీటితో మురికి కూపంగా మారడంతో విద్యార్థులు పాఠశాలకు వెళ్లాలంటే అష్టకష్టాలు పడాల్సి వస్తోంది. బడికి వెళ్లాలంటే దుర్గంధం, దుర్వాసనను విద్యార్థులు భరించాల్సిందే.. వివరాల్లోకి వెళితే.. మండలంలోని ఉండ్రుగొండ గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఎదుట మురికి నీరు చేరి చెరువును తలపిస్తూ ఉండడంతో విద్యార్థులు బడికి వెళ్లలేకపోతున్నారు. పాఠశాల గ్రామానికి చివరగా ఉండడంతో వర్షానికి, ఇండ్లలో వాడుకున్న నీరు మొత్తం పాఠశాల ఎదుట మురికి కూపంగా తయారైంది. దీంతో విపరీతమైన దుర్వాసన వస్తోంది. పిల్లలు నడవడానికి వీలు కాకుండా ఉండడంతో పాఠశాలకు పోవడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు, గ్రామ పంచాయతీ సిబ్బంది స్పందించి మురుగు నీరు తొలగించాలని విద్యార్థుల తల్లి తండ్రులు కోరుతున్నారు.

యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

- తల్లిదండ్రులు కన్న కలలను సాకారం చేయాలి
- కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్
- జిల్లాలో.. ఘనంగా అంతర్జాతీయ మాదకద్రవ్యాల అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం

నవతెలంగాణ-సూర్యాపేట

యువత మత్తుపదార్థాలకు బానిసలవ్వకుండా వాటికి దూరంగా ఉండాలని, ఆ దిశగా అనుబంధ శాఖల అధికారులు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. బుధవారం అంతర్జాతీయ మాదకద్రవ్యాలు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకొని మహిళా శిశు సంక్షేమ, వయోవృద్ధులు దివ్యాంగుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లో డ్రగ్స్ ప్రోగ్రాం మిషన్ పరివర్తన పోస్టర్స్‌ను ఆవిష్కరించారు. అనంతరం కొత్త బస్టాండ్ నుంచి



సూర్యాపేటలో..

గాంధీ బొమ్మ, ఎంజీ రోడ్డు, సద్దలచెరువు వరకు మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ విద్యార్థులు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం-2024 సందర్భంగా జిల్లాలో మహిళ, శిశు, వికలాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్ జెండర్ వ్యక్తుల సాధికారత శాఖ అలాగే జిల్లా పోలీస్ శాఖ, జిల్లా ఎక్సైజ్ శాఖల యాంటి నార్కోటిక్స్ బ్యూరో, వారి ఆధ్వర్యంలో జిల్లాలోని విద్యార్థులు, యువతకు అవగాహన కల్పించాలని అన్నారు. మినీ ట్యాంక్ బండ్ దగ్గర ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులతో కార్యక్రమంలో పాల్గొన అందరితో డ్రగ్స్ రహిత సమాజంలో వారుభాగం అయేలా వారితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ యం.నాగేశ్వరావు, డీఎస్పీ రవి కుమార్, డీఎంహెచ్ఓ కోట చలం, జిల్లా సంక్షేమ అధికారి జ్యోతి పద్మ, డిఐఈవో కృష్ణయ్య, డ్రగ్ ఇన్స్పెక్టర్, ఎక్సైజ్ జిల్లా ఆఫీసర్ లక్ష్మ నాయక్, డీపీఆర్ఓ రమేష్ కుమార్, జూనియర్ కాలేజీ ప్రిన్సిపల్, కళాశాల విద్యార్థులు, జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయ సిబ్బంది, కళాశాల ప్రొఫెసర్‌లు, అధ్యాపకులు పాల్గొన్నారు.

కోదాడరూరల్:

యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, గంజాయి, డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల నిర్మూలనను ప్రజలందరూ సామాజిక బాధ్యతగా తీసుకోవాలని



కోదాడ రూరల్..

ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. బుధవారం అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహనా ర్యాలీని ఆర్డీవో సూర్యనారాయణ, డీఎస్పీ శ్రీధర్ రెడ్డి ప్రజా, ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డ్రగ్స్ మహమ్మారి వలన యువత పెడదారి పడుతుందని ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న గంజాయి, డ్రగ్స్, మత్తు పదార్థాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. అనంతరం కాశీనాథం ఫంక్షన్ హాల్‌లో కళాశాల విద్యార్థులకు ఎల్ఈడి స్క్రీన్ ద్వారా డ్రగ్స్ తీసుకుంటే కలిగే నష్టాలను వీడియోల రూపంలో అవగాహన కల్పించారు. డీఎస్పీ శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ.. యువత మత్తులో చిత్తు కావద్దని ఉన్నత లక్ష్యాలు పెట్టుకొని ఆ దిశగా అడుగులు వేయాలని సూచించారు. మత్తు పదార్థాలు తీసుకోవడం వల్ల జీవితం అంధకారం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల, వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు,ఎంపీపీ మల్లెల రాణి, జడ్పిటిసి కృష్ణకుమారి, పట్టణ సిఐ రాము, రూరల్ సీఐ రజిత రెడ్డి, ప్రముఖ వైద్యులు డాక్టర్ జాస్తి సుబ్బారావు, డివిజన్ విద్యాధికారి సలీం షరీఫ్, ఎన్ఎస్ఎస్ జిల్లా కోఆర్డినేటర్ వేముల వెంకటేశ్వర్లు, డాక్టర్ దశరథ, ఎస్ఐలు రంజిత్ రెడ్డి, అనిల్ రెడ్డి, నవీన్,



పెన్‌పహాడ్‌లో..

రాంబాబు మల్లేష్, మున్సిపల్ కౌన్సిలర్లు, డాక్టర్లు, న్యాయవాదులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

పెన్ పహాడ్:

మత్తు వ్యసనాలతో యువత జీవితం చిత్తు చేసుకుంటున్నారని ఎంపీడీఓ వెంకటేశ్వర్ రావు అన్నారు. మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో బుధవారం అంతర్జాతీయ మత్తు పదార్థాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన అవగాహనా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.

ఎస్ఐ పెరిక రవీందర్ మాట్లాడుతూ విద్యార్థులకు మత్తుపై వచ్చే సమస్యలపై అవగాహన కల్పించారు. ప్రపంచ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం 5.6 శాతం జనాభా అనగా 185 మిలియన్ల మంది ఇలా మాదక ద్రవ్యాలు వినియోగిస్తున్నట్లు అంచనాలు తెలుపుతున్నాయని అన్నారు. మాదక ద్రవ్యాల నిరోధానికి భారత ప్రభుత్వం నార్కోటిక్స్, డ్రగ్స్ అండ్ సైకోట్రాపిక్ సబ్స్టెన్సస్ చట్టాన్ని చేసిందని, ఈ మత్తు మందులు పండించేవారూ, వ్యాపారం చేసేవారు, తమతో కలిగివున్నవారు చట్టపరంగా కఠిన శిక్షలు ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు. మండల వైద్యాధికారి స్రవంతి మాట్లాడుతూ పలు రకాల మత్తు పదార్థాలు తీసుకోవడం వలన తీసుకున్నప్పుడు మనిషి వాస్తవ పరిస్థితికి భిన్నంగా ఆలోచించాలా చేస్తాయని, డెలీరియం అనే దశకు దారి తీసిన తర్వాత రాత్రికి,



మునగాలలో..

పగటికి తేడా తెలియదని తెలిపారు. ఉదాహరణకు చేతిలో ఫోన్ లేకపోయినా ఫోన్ ఉన్నట్లు ఊహించుకోవడం, కిటికీలను తలుపులుగా భావించడం, లేని మనుషలను ఉన్నట్లుగా ఊహించుకోవడం లాంటివి జరుగుతూ ఉంటాయని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి నకిరేకంటి రవి, ఏపిఎం అజయ్, ఒగ్గు సోమయ్య, వరకాల అంజయ్య, మధుసూదన్ రెడ్డి, నాగయ్య, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

మునగాల:

యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని తాహశీల్దారు వలిగొండ ఆంజనేయులు, ఎంపిడిఓ రమేష్ దీన్‌దయాల్ తెలిపాలు. బుధవారం మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కళాశా లలోఅంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సరదా కోసం మాదకద్రవ్యాలు తీసుకుంటే నష్టం తప్పదని హెచ్చరించారు. ఇంతకు ముందు ఇరవై అయిదేళ్ల వయస్సులో వ్యసనాలకు లోనైనవారు ఇప్పుడు పదహారేళ్లకే ఈ పదార్థాలను వాడుతున్నారని నివేదికలు చెబుతున్నాయని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ రవీందర్, డాక్టర్ పూజ, ఎంఎస్ఐ నాగేశ్వరరావు, తెలంగాణ ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ శ్రీమతి సాయి ఈశ్వరి, రెవిన్యూ అధికారి రి గవ్వా రాధారెడ్డి, పిఆర్ నీరు మండల అధ్యక్షులు నాగేశ్వరావు, అంబేద్కర్, ప్రసన్న కుమారి పాల్గొన్నారు.



నేరేడుచర్లలో..

నేరేడుచర్ల:

మత్తులో పడితే విద్యార్థుల జీవితాలు చిత్తుచిత్తు అవుతాయని, మత్తుకు విద్యార్థులు దూరంగా ఉండాలని నేరేడుచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ గుడిపాటి లక్ష్మయ్య అన్నారు. బుధవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులతో మత్తుపదార్థాలపై ర్యాలీ నిర్వహించి మాట్లాడారు. యువత మత్తుపదార్థాలకు అలవాటు పడి వాటికి బానిసలుగా మారిన వారిని ప్రాథమిక దశలోనే గుర్తించి చికిత్స అందిస్తే త్వరగా కోలుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ :

మత్తుకు బానిసైతే జీవితం చిత్తని జీవితం నరకప్రాయంగా మారుతుందని సీనియర్ సివిల్ జడ్జి జిట్ట శ్యామ్ కుమార్ అన్నారు. బుధవారం స్థానిక డిగ్రీ కళాశాలలో జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు ఇటీవల కాలంలో మత్తుమందుల రవాణా వాడకం పెరిగిందని ఎక్కువైందని మీడియా ద్వారా తాను తెలుసుకున్నానన్నారు. విద్యార్థులు మత్తు మందుల వాడకానికి దూరంగా ఉండాలని కష్టపడి చదివి ఉన్నత ఉద్యోగాలలో స్థిరపడాలన్నారు వాటిని అరికట్టడానికి తమ వంతు పాత్ర పోషించాలన్నారు. మత్తుమందుల వాడకంలో నేర నిరూపణ అయితే కఠినంగా శిక్షలు ఉంటాయని వాటినుండి బయటకు రావడం కష్ట సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో బార అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జక్కుల వీరయ్య న్యాయవాదులు ఎమ్మెస్



హుజూర్‌నగర్..

రాఘవరావు సైదులు శంకర్ నాయక్ ఎస్ కే సైదా ప్రభుత్వ డిగ్రీ మరియు జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ భీమార్జున్ రెడ్డి ప్రసాద్ సిఐ చరమండరాజు ఎస్సై ముత్తయ్య వాలంటీర్లు సుశీల శ్యాం కుమార్ పారా లీగల్ వాలంటీ రోలు న్యాయశాఖ సిబ్బంది శ్యామ్ కుమార్ సుశీల తదితరులు పాల్గొన్నారుపాల్గొన్నారు.

నాణ్యమైన వస్త్రాలు విక్రయించాలి

- మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట



వినియోగదారుల అభిరుచి మేరకు నాణ్యమైన వస్త్రాలను విక్రయించి వారి మన్ననలు పొందాలని మాజీ మంత్రి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాంరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక నిర్మల హాస్పిటల్ సమీపంలో బ్లూ వేల్ బట్టల దుకాణాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. మారుతున్న పరిణామాలకు అనుగుణంగా నిత్య నూతన వెరైటీలను వినియోగదారులకు అందుబాటులో ఉంచాలన్నారు. వినియోగదారుల నమ్మకాన్ని చూరగొంటేనే వ్యాపారం అభివృద్ధి చెందుతుందన్నారు. దుకాణ నిర్వాహకులు ఎండి సోహెబ్ మాట్లాడుతూ తమ దుకాణంలో వస్త్రాలపై ప్రతిరోజు 30 శాతం రాయితీ ఇవ్వడం జరుగుతుందన్నారు. తమ వద్ద జీన్స్, టీషర్ట్స్, కార్గో, బ్యాగ్ పాయింట్స్ అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కొప్పుల వేనారెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కెక్కిరేణి శ్రీనివాస్, మౌలానా అత్తర్, కుబెర్, సుహాస్, షరీఫ్, నసీర్, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.



అధికారులు నిజాయితీగా పనిచేయాలి

- ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి

నవతెలంగాణ-కోదాడరూరల్

అధికారులు నిజాయితీగా సమన్వయంతో పని చేయాలని ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ మల్లెల రాణి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈసారి అధిక మొత్తంలో నిధులను తీసుకువచ్చి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడుపుతానని ఆమె అన్నారు. అందరూ సమన్వయంతో పనిచేస్తే కోదాడని ఒక లెవెల్లో తీసుకువెళ్తానని ఆమె అన్నారు. ఇప్పటివరకు కోదాడ మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపిన ఎంపీటీసీలకు, ఎంపీపీ, జెడ్పిటిసిలకు ధన్యవాదాలు తెలిపారు. ప్రజాప్రతినిధులకు చివరి సమావేశం కావడంతో ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిని ఘనంగా సన్మానించారు.ముందుగా అధికారులు జరిగిన అభివృద్ధి జరుగుతున్న అభివృద్ధి గురించి తెలిపారు.ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి కృష్ణకుమారి, వైస్ ఎంపీపీ లిక్కి గురవమ్మ వెంకటయ్య, ఎంపీడీవో వివి రామచంద్రరావు, ఎమ్మార్వో సాయి గౌడ్, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

రేపు ఉచిత కంటివైద్య శిబిరం

నవతెలంగాణ-తుంగతుర్తి

ఈ నెల 28న మండల కేంద్రంలోని విశ్రాంతి ఉద్యోగుల సంఘ భవనంలో ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం అధ్యక్షుడు పోలవరపు సంతోష్ తెలిపారు. బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈ శిబిరానికి హైదరాబాదు నుండి మేడి ఆసుపత్రికి సంబంధించిన కంటి డాక్టర్లు వస్తున్నందున విశ్రాంతి ఉద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉచిత వైద్య కంటి శిబిరం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు.

మండల అభివృద్ధికి అధికారులు సహకరించాలి

- కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి

నవతెలంగాణ-చిలుకూరు



చిలుకూరు మండల అభివృద్ధికి ప్రభుత్వ అధికారుల సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందించినప్పుడే అభివృద్ధి చెందుతుందని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో జరిగిన మండల సర్వసభ్య సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.

కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చే సంఘ బంధాలకు కుట్టు మిషన్లు ట్రాక్టర్లు గడ్డి మిషన్లు డెయిరీలు తదితర సామాన్లను సంఘంలోని కొంతమంది వారికి నచ్చిన సంఘాలకు ఇచ్చుకుంటున్నారనే వాదన వినిపించారు.ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం గ్రామంలో ఉన్న ప్రజలందరికీ తెలియపరచి వచ్చిన అప్లికేషన్లలో నిజమైన అభ్యర్థిని ఎంపిక చేయవలసి ఉండగా ఇలా చేయటం ఏమిటని ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి ప్రశ్నించారు. ఉపాధి హామీ ఏపీవో నిర్మల మాట్లాడుతుండగా కొంతమందికి మాత్రమే వంద రోజులు పని కల్పిస్తున్నారని కొంతమందికి వందరోజుల పని కల్పించడం లేదని వాదనలు వస్తున్నాయని ఎమ్మెల్యే తెలిపారు.

అనంతరం పోరస్ లేబొరేటరీస్ ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాద్ కంపెనీ 25 లక్షల రూపాయలతో నూతన గ్రంథాలయ భవనం నిర్మాణం చేయడంతో ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి ప్రారంభోత్సవం చేశారు.

అనంతరం మదర్ డెయిరీ పాల కేంద్రం వార్షికోత్సవంలో పాల్గొని ఆమె మాట్లాడారు. రైతుల సహాయ సహకారాలతో మదర్ డెయిరీ ముందుకు తీసుకెళ్లాలని ఈ విషయంలో తన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోదాడ ఆర్డీవో సూర్యనారాయణ మండల తాసిల్దార్ ధ్రువ కుమార్, ఎంపీడీవో గిరిబాబు, మండల ఎంపీపీ బండ్ల ప్రశాంతి కోటయ్య, జెడ్పిటిసి బొలిశెట్టి శిరీష నాగేంద్రబాబు ఎంపీటీసీ 1..బెల్లంకొండ రమణ నాగయ్య ఎంపీటీసీ 2 వడ్డేపల్లి కళ్యాణి కోటేష్ మదర్ డెయిరీ పాల సంఘం అధ్యక్షులు నెల్లూరు నాగేశ్వరావు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కీత వెంకటేశ్వర్లు ఎడవెల్లి పుల్లారావు ఎస్. కె సోందు సంక్రాంతి విజయ శేఖర్ గంగిరెడ్డి నాగిరెడ్డి పొందూరి రమేష్ గంగిరెడ్డి సైదిరెడ్డి పాల్గొన్నారు

నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించాలి: డీవైఎఫ్ఐ



- డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు కోట రమేష్

నవతెలంగాణ-మునగాల

తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం చొరవ చూపాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు కోట రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మునగాల నేలమర్రి గ్రామాల్లో డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో యువజన సమస్యలపై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ప్రభుత్వాన్ని కోరారు. ఉద్యోగ ని యామకాల పై జాబ్ క్యాలెండర్ ప్రకటించాలని సూచించారు. ఎన్నికల ముందు నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీ కనుగుణంగా గ్రూప్ 2, గ్రూప్ 3 పోస్టులను పెంచాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం చెల్లిస్తానన్న నాలుగు వేల రూపాయల నిరుద్యోగ భృతి ని తక్షణమే చెల్లించాలని కోరారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలు ముగిసినందున రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగుల ఉద్యోగ నియామకాల వాగ్దానాల అమలు కోసం చొరవ చూపాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆయా జిల్లాల్లో స్థానిక పరిశ్రమల్లో స్థానికులకు ఉద్యోగా లు కల్పించే విధంగా చర్యలు చే పట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కాసాని కిషోర్, బోయిళ్ల నవీన్, నా యకులు వినోద్, సతీష్, సురేంద ర్,తదితరులు పాల్గొన్నారు.

డెక్కన్ సిమెంట్స్‌లో జాతీయ విద్యుత్ భద్రతా వారోత్సవాలు

నవతెలంగాణ-పాలకీడు

మండలంలోని భవానిపురం డెక్కన్ సిమెంట్ పరిశ్రమలో జాతీయ విద్యుత్ భద్రత వారోత్సవాలను ఘనంగా యాజమాన్యం నిర్వహించింది. విద్యుత్ వినియోగంలో సురక్షితమైన భద్రత నియమాలను పాటించడం ద్వారా జీవితాన్ని సురక్షితం చేసుకోవాలని యాజమాన్యం కార్మికులకు సూచించింది. కర్మాగార పని ప్రదేశంలో విద్యుత్ సంబంధిత భద్రత నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించింది. ఈ రంగంలో అత్యంత చిన్న నిర్లక్ష్యాలు కూడా పెద్ద ప్రమాదాలకు కారణమవుతాయని సంస్థ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాసరాజు, జీఎం నాగమల్లేశ్వరరావు సిబ్బందికి



సూచించారు. ఈ కార్యక్రమంలో సేఫ్టీ ఆఫీసర్ వేణు, సీనియర్ మేనేజర్ బాబురావు, ఎలక్ట్రిసిటీ మేనేజర్ వి రమేష్, సిబ్బంది కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

ప్రి-స్కూల్ విద్యను బలోపేతం చేయండి

- ఐసీడీఎస్ ప్రాజెకు సీడీపీఓ వెంకటరమణ



నవతెలంగాణ-తుంగతుర్తి

అంగన్వాడీ కేంద్రాలలో పూర్వ ప్రాథమిక విద్య(ప్రి స్కూల్)ను బలోపేతం చేయాలని ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీఓ వెంకటరమణ అన్నారు. బుధవారం అంగన్వాడీ టీచర్లకు ఈసిసిఈపై మూడు రోజుల శిక్షణ ముగింపు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. అంగన్వాడీ కేంద్రాలలో పూర్వ ప్రాథమిక పాఠశాల (ప్రీ స్కూల్స్)ను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ప్లేస్కూల్ నిర్వహణపై దిశా నిర్దేశం చేశామని అన్నారు. గ్రామాల్లోని 3-6 సంవత్సరాలు వయస్సు గల పిల్లలకు నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ స్థాయిలో ప్రేరణాత్మక, కృత్యాధార బోధన ఉంటుందని తెలిపారు. విద్యార్థులకు ఆట పాటలు, ప్రకృతి, సైన్స్, యోగ, గణితంతో పాటు రంగుల బొమ్మలతో ఇతర అంశాలపై అవగాహన కల్పించాలని ఉపాధ్యాయులకు సూచించామని అన్నారు. ప్రతి రోజు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు వివిధ కార్యక్రమాలు, కృత్యాలతో పిల్లలకు విద్యా బోధన చేయాలని వివరించారు. పిల్లల్లో వచ్చిన మార్పులు అభివృద్ధిని ఎప్పటికప్పుడు తల్లిదండ్రులకు తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు ప్రమీల, లక్ష్మి అనురాధ ఆయా గ్రామాల అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

జులై 7న దండోరా రజతోత్సవాలు



- కరపత్రం విడుదల

నవతెలంగాణ-కోదాడరూరల్

జులై 7న హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో జరిగే మాదిగ, మాదిగ ఉప కులాల దండోరా రజతోత్సవాల విజయవంతానికి మాదిగలు అధిక సంఖ్యలో తరలిరావాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చింతా బాబు మాదిగ పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలో రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య ఆదేశాల మేరకు నియోజకవర్గ ఇన్‌చార్జి బాణాల అబ్రహం, పట్టణ అధ్యక్షులు ఏర్పుల చిన్ని అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని రజతోత్సవాల కరపత్రాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. మాదిగ దండోరా ఉద్యమం మాదిగ రిజర్వేషన్ పోరాట సమితిగా ఏర్పడి ఏబిసిడి వర్గీకరణ లక్ష్యంగా ఉద్యమాన్ని ముందుకు తీసుకువెళ్లే క్రమంలో ఎంతోమంది అమరులైనారని తెలిపారు. గ్రామాల్లో, మండలాల్లో, నియోజకవర్గాల్లో, జిల్లా కమిటీలతో రెండు తెలుగు రాష్ట్రాల్లో సంఘం బలోపేతంగా ఉందన్నారు. రజతోత్సవాలకు మాదిగలు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి బొల్లె పోగు స్వామి మాదిగ, ఎమ్మెస్ నాయకులు పిడమర్తి బాబు, మండల అధ్యక్షులు నారకట్ల ప్రసాద్, చిలుకూరు మండల అధ్యక్షులు కందుకూరు నాగేశ్వరరావు, చింత వినయ్, అమరబోయిన ప్రభు, చంటి, గుండె పొంగు సిసింద్రీ, కందుకూరి తిరుపతి, కుడుముల ఎర్ర శీను, పంది వెంకటి, సోంపొంగు వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు

ముస్లింలు లేని చోట ప్రభుత్వ భూమిని ఈద్గాకు కేటాయించవద్దు



- తహశీల్దార్‌కు గ్రామస్తుల వినతి

నవతెలంగాణ-నేరేడుచర్ల

ముస్లిం కుటుంబాలు లేని తమ ప్రాంతాల పరిధిలో ప్రభుత్వ భూమిని ఈద్గాకు కేటాయించవద్దని పాత నేరేడుచర్ల కమలానగర్ ప్రాంత ప్రజలు నేరేడుచర్ల తహశీల్దార్ సైదులకు బుధవారం వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆ ప్రాంతాల ప్రజలు మాట్లాడుతూ పాత నేరేడుచర్ల కమలానగర్ మధ్యలో సర్వే నెంబర్ 633లో ప్రభుత్వ భూమి ఉన్నదని, ఆ భూమిని ఈద్గా నిర్మాణానికి తమకు అనుమతిచ్చారని ఒక వర్గం వారు, గతంలో భూమి స్వాధీన పరచుకోవడానికి వచ్చారని అప్పుడు రెండు గ్రామాల వారు ఏకమై వారిని అడ్డుకొని ఆ స్థలం నుండి పంపించేశామని అసలు ముస్లిమ్స్ లేని మా ప్రాంతాలలో ఆ భూమిని వారికి ఎలా కేటాయిస్తారని అన్నారు. ప్రభుత్వ భూమి సర్వే చేయడానికి వచ్చిన ప్రభుత్వ అధికారులను అడ్డుకున్న ఆ ప్రాంతాల ప్రజలు. ఈ ప్రభుత్వ భూమిని ఇల్లు లేని నిరుపేదలు కేటాయించాలని లేదా ప్రభుత్వ కార్యాలయాలకు కేటాయించాలని గత 50ఏండ్లుగా బతుకమ్మ పండుగ ఈ ప్రాంతంలో నిర్వహిస్తున్నామని దానికైనా కేటాయించాలని తహసిల్దార్‌ను కోరారు. ఈ వినతి పత్రం ఇచ్చిన వారిలో నర్సిరెడ్డి, సంకలమద్ది సత్యనారాయణరెడ్డి, తాళ్ల నరేందర్ రెడ్డి, పూర్ణచంద్రరావు, వెంకటరెడ్డి రామిరెడ్డి, అమృత రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి ప్రతాపరెడ్డి అనిత, లీలమ్మ విజయ, సుజాత, కోటమ్మ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

బీర్ల ఐలయ్యకు మంత్రి పదవి ఇవ్వాలి

నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్

యాదగిరిగుట్ట మండలం మాసాయిపేట బుధవారం, ఆలేరు నియోజకవర్గ ప్రజల ఆకాంక్ష బీర్ల ఐలయ్యకు మంత్రి పదవి అని పీఏసీఎస్ డైరెక్టర్, యాదగిరిగుట్ట మండల వర్కింగ్ ప్రెసిడెంట్ యేమాల ఏలెందర్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.బీర్ల ఐలయ్యకు మంత్రివర్గ విస్తరణలో స్థానం కల్పించాలని డిమాండ్ చేశారు.పదవులకే వన్నె తెచ్చే వ్యక్తిత్వం ఆయనదని కొనియాడారు. నియోజకవర్గ, రాష్ట్రస్థాయిలో ఏ పదవి లేనప్పుడే బీర్ల ఫౌండేషన్ పెట్టి అనేక పేద, మధ్యతరగతి, బడుగు బలహీన వర్గాలకు సేవ చేశారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆయన సేవలను గుర్తించి మంత్రివర్గ విస్తరణలో స్థానం కల్పించాలని కోరారు. నిరుపేదలు ఇళ్లు కట్టుకుంటామంటే సిమెంటు దాతగా మారి పేద ప్రజల సొంతింటి కలను నిజం చేశారన్నారు.



కొలనుపాక సురభి పాలసంఘం అధ్యక్షునిగా ఎం.సోమయ్య

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండలం కొలనుపాక సురభి పాలసంఘం సొసైటీ ఎన్నికలు బుధవారం నిర్వహించగా నూతన అధ్యక్షునిగా మామిడాల సోమయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అంతకుముందు ముగ్గురు నూతన డైరెక్టర్లుగా మామిడాల భాను, గంగరబోయిన నాగరాజు, మల్లయాదగిరి ఎన్నికయ్యారు. నూతన అధ్యకుడు సోమయ్య, ఇతర డైరెక్టర్లను సంఘం సభ్యులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్ర మంలో మాజీ అధ్యక్షుడు గడ్డం నాగరాజు, చుక్కల బాలయ్య, బొంకూరి సంతోష్, మామిడాల ప్రవీణ్, పాడిరైతులు పాల్గొన్నారు.



మైలారిగూడెం పాలసంఘం చైర్మెన్‌గా కొండల్‌రెడ్డి

నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్

యాదగిరిగుట్ట మండలం మైలారిగూడెం బుధవారం, పాల సంఘం చైర్మెన్‌గా మాజీ ఉపసర్పంచ్ మారెడ్డి కొండల్‌రెడ్డి రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి మెతుకు భాస్కర్‌రెడ్డి తెలిపారు. నూతన డైరెక్టర్లుగా గౌడ మల్లేష్, పసుల లావణ్య ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా చైర్మెన్ మారెడ్డి కొండల్‌రెడ్డి మాట్లాడుతూ పాలసంఘం అభివృద్ధికి కృషి చేస్తానన్ని ,పాడి రైతులకు అండగా ఉంటానన్ని తెలిపారు.తన ఎన్నికకు సహకరించిన డైరెక్టర్లకు, పాడిరైతులకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు బండిముత్యాలు, బండి రమేష్, ఒగ్గు వెంకటేష్, గుండపల్లి బాలరాజు, పాడి రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



ముంపువాసులకు నష్టపరిహారం చెల్లించాలి

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

బస్వాపురం ప్రాజెక్టు లో ముంపునకు గురవుతున్న బీఎన్.తిమ్మాపురం మిగతా గ్రామాలకు నష్టపరిహారం చెల్లించాలని బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి వాల్దస్ రాజు కాలభైరవ అన్నారు.బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం సంబంధించిన నాయకులు గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ముంపు గ్రామాల సమస్యలు పరిష్కారం చేస్తామని చెప్పి అధికారంలోకొచ్చాక ముంపునకు గురవుతున్న భూ నిర్వాసితులను పట్టించుకోవడం లేదన్నారు.వెంటనే స్థానిక ఎమ్మెల్యే పట్టించుకుని భూనిర్వాసితులకు అన్ని విధాలుగా న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పలువురు ముంపువాసులు పాల్గొన్నారు.

ఇండోర్ స్టేడియాన్ని ఉపయోగంలోకి తీసుకురావాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

నియోజకవర్గం కేంద్రంలోని ఇండోర్ స్టేడియాన్ని ఉపయోగంలోకి తీసుకురావాలని డీవైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి భువనగిరి గణేష్ కోరారు.ఆ సంఘం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో గురువారం యువజన సర్వే నిర్వహించారు.ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ ఆలేరు పట్టణ కేంద్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఇండోర్ స్టేడియం ఏర్పాటు చేసినా స్టేడియంలో కనీస మౌలిక వసతులు కల్పించకుండా ,పేరుకు మాత్రమే స్టేడియాన్ని ఏర్పాటు చేశారని విమర్శించారు.ఆలేరు పట్టణ కేంద్రానికి మారుమూల గ్రామాల నుండి అనేక మంది యువత క్రీడల సాధన కొరకు వస్తుంటారని, క్రీడలపై నైపుణ్యం కలిగిన, ఆసక్తి కలిగిన యువత ఇండోర్ స్టేడియంలో సరైన మౌలిక సదుపాయాలు లేక ఉపయోగించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాలలో క్రీడలపై ఆసక్తి కలిగిన అనేకమంది క్రీడాకారులు ప్రభుత్వాల నుండి ప్రోత్సాహం లేక, ఉపాధి లేక, వారి నైపుణ్యాన్ని బయటికి తీసుకురాలేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి నరేష్, భరత్, ప్రశాంత్, రాజు తదితరులు పాల్గొన్నారు.



ఆలేరు ఏఎస్సైకి సన్మానం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు పట్టణ నూతన ఏఎస్ఐగా లోగుంట్ల ఆంజనేయులు ఇటీవల పదవి బాధ్యతలు చేపట్టడంతో బుధవారం బీజేపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువాతో ఘనంగా సన్మానించారు. బాధ్యతలు చేపట్టిన ఆయనకు శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి దశరథ, జిల్లా కార్యవర్గ సభ్యుడు ఐడియా శ్రీనివాస్ ,బీజేపీ ఓబీసీ మోర్చా నాయకుడు గుత్తి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



విద్యాసంస్థల బంద్

నవతెలంగాణ-మోటకొండూర్

ప్రభుత్వ పాఠశాలల మౌలిక వసతులపై టీచర్ల కొరత, ప్రయివేట్ విద్యాసంస్థల ఫీజు నియంత్రణపై ప్రభుత్వ మొండి వైఖర్ని వ్యతిరేకిస్తూ అఖిల భారత విద్యార్థి పరిషత్ పిలుపుమేరకు మోటకొండూర్ కేంద్రంలోని ప్రభుత్వ ప్రయివేట్ విద్యాసంస్థలను బంద్ చేశారు..

విందులో సీఎం రేవంత్‌రెడ్డి ,భువనగిరి ఎంపీ

నవతెలంగాణ-ఆలేరుటౌన్

దేశ రాజధాని ఢిల్లీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారిక నివాసంలో కాంగ్రెస్ రాష్ట్ర ఇన్‌చార్జి దీపా దాస్ మున్షి మంగళవారం రాత్రి ఏర్పాటు చేసిన విందు కార్యక్రమానికి సీఎం రేవంత్‌రెడ్డితో కలిసి భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి కుటుంబసభ్యులతో హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీని సీఎంతో పాటు దీపాదాసుమున్షి ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ముఖ్య నేతలు పాల్గొన్నారు.



యథేచ్ఛగా పుస్తకాలు అమ్ముతున్నా పట్టించుకోని డీఈఓ

నవతెలంగాణ-వలిగొండ

వలిగొండ పవిత్రాత్మ ప్రయివేట్ స్కూల్‌లో యథేచ్ఛగా పుస్తకాలు అమ్ముతున్నా విద్యార్థులు, విద్యార్థి తల్లిదండ్రులు ఎస్సీ,ఎస్టీ,బీసీ, విద్యార్థి సంఘం నాయకులు బుధవారం రెడ్ హ్యాండెడ్ గా పట్టుకొని ఫోన్ చేసి చెప్పిన మాకు సంబంధం లేదని చెప్పినా డీఈఓ నారాయణరెడ్డి,ఎంఈఓ శ్రీధర్‌పై చట్టచరమైన చర్యలు తీసుకోవాలని బీసీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొల్ల రాముడి డిమాండ్ చేశారు.బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.ఈ సమావేశంలో ఆ సంఘం జిల్లా నాయకులు సల్ల మనీల్, లింగస్వామి, సరిత, మహేందర్, భాస్కర్, విజయ్ పాల్గొన్నారు.

ఆలేరు పట్టణంలో తేలికపాటి వర్షం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు పట్టణంలో, మండలంలోని పలు గ్రామాలలో బుధవారం తేలికపాటి వర్షం కురిసింది.ఇటీవల మండలంలోని పలువురు రైతులు విత్తనాలు విత్తడంతో ఈ వర్షంఎంతో ఉపయోగ పడుతుందని హర్షం వ్యక్తం చేశారు. వర్షం కారణంగా విద్యార్థులకు పాఠశాలల నుండి ఇంటికి వెళ్లేందుకు అంతరాయం ఏర్పడింది. సాయంత్రం కురిసిన వర్షం కారణంగా టెన్త్ క్లాసు విద్యార్థులకు ట్యూషన్‌కు వెళ్లేందుకు ఇబ్బంది తలెత్తుతుంది. తేలికపాటి వర్షానికే పట్టణంలో రోడ్లకు ఇరువైపులా వరద నీరొచ్చి చేరింది.వర్షం పడుతుండడంతో పట్టణంలోని పలు ప్లాస్టిక్ సామాను దుకాణంలో గొడుగులు విరివిగా అమ్ముడయ్యాయి. వర్షం పడు తుండడంతో గొడుగుల రేటు అమాంతం పెంచి అమ్ముతున్నారని వినియోగదారులు వాపోయారు.



రాచకొండను మింగేస్తున్న...

భూ రాబందులు



- అక్రమ రిజిస్ట్రేషన్లకు పాల్పడుతున్న అధికారులు
- గ్రామపంచాయతీకి కేటాయించిన భూమిని తిరిగి అమ్ముతున్న నిర్వాహకులు
- సర్టిఫికెట్లను కొనుగోలు చేసి భూకబ్జాలకు పాల్పడుతున్న రియల్టర్లు

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం

మండలంలోని రాచకొండ గుట్టలు14, 321 ఎకరాల్లో విస్తరించి ఉంది. ఇందులో 9,418.19 ఎకరాలు అటవీ భూములు, 2,217.20 ఎకరాలు పట్టా భూములు, 2,063 ఎకరాలు లావుని పట్టా భూములు, 622 ఎకరాలు సీలింగ్ భూములు ఉన్నాయి. 2007లో హైదరాబాద్‌కు చెందిన. ఓసియన్ ప్రెస్టేజ్ నిర్వాహకులు రైతుల నుంచి భూమిని కొనుగోలు చేసి సుమారుగా 925 ఎకరాల్లో ఇండ్ల నిర్మాణం కోసం ప్లాట్లను చేసి లేఅవుట్ చేశారు. ప్రభుత్వ నిబంధన ప్రకారం స్థానిక గ్రామపంచాయతీకి ఇవ్వాల్సిన 10 శాతం భూమి కింద 90 ఎకరాలు గ్రామపంచాయతీకి కేటాయించారు.గ్రామ పంచాయతీకి కేటాయించిన సర్వే నెంబర్లకు సంబంధించిన స్థలాన్ని లేఅవుట్‌లో ప్రత్యేకంగా గుర్తించినప్పటికీ గ్రామపంచాయతీ పేరున కేటాయించిన భూమిని రిజిస్ట్రేషన్ గాని, మార్పిడిగాని చేయలేదు.పైగా 2017లో అప్పటి కేసీఆర్ ప్రభుత్వం భూప్రక్షాళన పేరుతో ధరణి పోర్టల్‌ను తీసుకు రావడంతో సీలింగ్ చట్టం ప్రకారం ప్రభుత్వం తీసుకున్న సీలింగ్ భూమి రైతుల పేరున 1బీ సర్టిఫికెట్లు వచ్చాయి. దీంతో భూ యజమానులు కబ్జాలో లేకున్నప్పటికీ కొంతమంది రాజకీయ పలుకుబడి కలిగిన రియల్ ఎస్టేట్ వ్యాపారులకు సర్టిఫికెట్లను అమ్ముకొన్నారని తెలిసింది. రాజకీయ పలుకుబడితోపాటు ధన పలుకుబడిని ఉపయోగించుకుని రియల్ ఎస్టేట్ వ్యాపారులు అధికారులను లొంగదీసుకుని తప్పుడు పద్ధతుల ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వానికి చెందాల్సిన సీలింగ్ భూమిని యథేచ్ఛగా కబ్జా చేసి అధిక ధరలకు ఇతరులకు విక్రయిస్తున్నట్లు స్థానిక గిరిజనులు ఆరోపిస్తున్నారు. 84 సర్వే నెంబర్‌లో ఉన్న సీలింగ్ భూమిని కొనుగోలు చేసిన రియల్ ఎస్టేట్ వ్యాపారి ఓసియన్ ప్రెస్టేజ్ వారు చేసిన లేఔట్‌లో గ్రామపంచాయతీకి కేటాయించిన వ్యవసాయేతర భూమిలో కబ్జా పెట్టి పాసుబుక్కులు సైతం పొందినట్లు గిరిజనుల ఆరోపిస్తున్నారు. అందుకు స్థానికంగా ఉండే గ్రామపంచాయతీ పాలకవర్గంతో పాటు మరికొంతమంది అసోసియేషన్ నాయకులు సహకరించినట్లు గిరిజనులు ఆరోపిస్తున్నారు. అదే 84 సర్వే నెంబర్లలో లేఅవుట్ యజమానులు పార్కు కోసం కేటాయించిన 5 ఎకరాల స్థలాన్ని కొంతమంది బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు రాజకీయ పలుకుబడిని ఉపయోగించుకుని తప్పుడు పద్ధతుల ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకుని అట్టి స్థలాన్ని కబ్జా చేస్తున్నారని గిరిజనులు ఆవేదన వ్యక్తం చేశారు. లేఅవుట్‌లో సర్వేనెంబర్ 24, 27లో గ్రామ పంచాయతీకి కేటాయించిన మూడు ఎకరాల భూమిని చౌటుప్పల్ మండలానికి చెందిన ఇద్దరు వ్యక్తులు తప్పుడు పద్ధతుల ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకున్నారన్న ఆరోపణలు వినవస్తున్నాయి.సదరు వ్యక్తులు ఈ భూమిని కబ్జా చేస్తుండగా స్థానిక గిరిజనులు కొంతమంది అడ్డుకున్నట్లు తెలిసింది. 27 సర్వేనెంబర్‌లోని మరో మూడెకరాల భూమిని కొనుగోలు చేసిన వ్యక్తి గ్రామపంచాయతీ పాలకవర్గంతో కుమ్మక్కై వారి చేతనే జేసీబీతో భూమిని చదును చేయిస్తూ కబ్జా పెట్టే ప్రయత్నం చేస్తున్నారని సమాచారం.సర్వేనెం.43లో 15 ఎకరాలు సీలింగ్ భూమి ఉండగా.. అధికారులు తప్పుడు రిజిస్ట్రేషన్ చేశారు.గిరిజనులు కబ్జాలో ఉంటూ సాగు చేసుకుంటున్న రాచకొండలోని సర్వేనెం.273/6 లోని 180 ఎకరాలు అప్పటి రాణి అయిన జహారున్నీసా బేగం, వారి వారసుల పేరును 1బీ సర్టిఫికెట్ రావడంతో కొంతమంది బీఆర్ఎస్, కాంగ్రెస్ ముఖ్య నాయకులు సర్టిఫికెట్లను కొనుగోలు చేసి కబ్జాలో ఉన్న గిరిజన రైతులను భయభ్రాంతులకు గురిచేస్తున్నట్లు తెలిసింది.గతంలో ప్రభుత్వం భూ సీలింగ్ చట్టం ప్రకారం స్వాధీనం చేసుకున్న భూమిని రైతు పేరు తొలగించకపోవడంతో ధరణి పోర్టల్‌లో అదే వ్యక్తుల పేరును 1బీ సర్టిఫికెట్ రావడంతో సర్టిఫికెట్లను కొనుగోలు చేసిన రియల్ ఎస్టేట్ వ్యాపారులు రాచకొండలో భూకబ్జాలకు పాల్పడుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఓసియన్ ప్రెస్టేజ్ నిర్వాహకులు లేఅవుట్‌కు ముందు రైతుల దగ్గర కొనుగోలు చేసిన డాక్యుమెంట్ల ఆధారంగా గ్రామ పంచాయతీకి కేటాయించిన భూమిని తిరిగి ఇతరులకు విక్రయిస్తున్నట్లు ఆరోపిస్తున్నారు. గ్రామపంచాయతీకి కేటాయించిన స్థలాన్ని కాపాడుకోవాల్సిన పాలకవర్గ సభ్యులే రియల్ ఎస్టేట్‌ల కొమ్ము కాస్తున్నారనే విమర్శలు సైతం వినిపిస్తున్నాయి.సంబంధిత అధికారులు వెంటనే జోక్యం చేసుకొని భూకబ్జాల నుంచి రాచకొండను కాపాడాలని పలువురు గిరిజనులు రైతులు కోరుతున్నారు.

> మండలంలోని రాచకొండలో భూ ఆక్రమణదారులు యథేచ్ఛగా కబ్జాలకు పాల్పడుతున్న పట్టించుకునే దిక్కు లేకుండా పోయిందని పలువురు గిరిజనులు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో భూ రాబంధులు రాచకొండ గుట్టలను మింగేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

గ్రామ పంచాయతీకి కేటాయించినట్టు రికార్డు లేదు

సంస్థాన్‌నారాయణపురం తహసీల్దార్-కృష్ణ

మండలంలోని రాచకొండలో ఓసియన్ ప్రెస్టేజ్ పార్క్ నిర్వాహకులు చేసిన లేఅవుట్‌లో గ్రామ పంచాయతీకి కేటాయించిన స్థలానికి ు సంబంధించిన రికార్డులు ఎక్కడా లేవు.ధరణి పోర్టల్‌లో వ్యక్తుల పేరు మీద నమోదైన భూమిని వారు ఇతరులకు అమ్ముకొని రిజిస్ట్రేషన్లు చేస్తున్నారు.వాటిని అడ్డుకునే అధికారం మాకు లేదు. గ్రామపంచాయతీ పాలకవర్గమే అడ్డుకోవాల్సి ఉంది

జీపీ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలి

- జీపీ ఎంప్లాయీస్, వర్కర్స్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గణపతిరెడ్డి

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

గ్రామపంచాయతీ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న వేతనాలు చెల్లించి మల్టీపర్పస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గణపతిరెడ్డి,సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు దాసరి పాండు అన్నారు. బుధవారం సీఐటీయూ ఆధ్వర్యంలో కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి మాట్లాడారు. గ్రామపంచాయతీ సిబ్బందికి బకాయిగా ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలని, కార్మికులందర్ని పర్మనెంట్ చేయాలని వేతనాల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని కోరారు.కారోబార్, బిల్ కలెక్టర్‌ను సహాయ కార్యదర్శిగా నియమించాలని కోరారు.జీవో నెంబర్ 51 సవరించి మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, పాత కేటగిరీలు అన్నింటిని యథావిధిగా కొనసాగించాలన్నారు.ఇన్సూరెన్స్ బీమా సౌకర్యాలు కల్పించాలని, జనాభా ప్రాతిపదికన కార్మికులను తీసుకోవాలని ప్రస్తుతం పనిచేస్తున్న వారందరికీ వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు.కార్మిక బీమా సౌకర్యాలు కల్పించాలని కోరారు. గ్రామపంచాయతీ సిబ్బంది, కార్మికులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు ఎం మధు, తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర మహిళా కన్వీనర్ పొట్ట యాదమ్మ, గ్రామపంచాయతీ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం ఈశ్వర్, అధ్యక్షులు బందెల భిక్షం, మందయాదగిరి, రమేష్, బాల మల్లయ్య, పరమేశ్, ఎల్లమయ్య, యాదగిరి, సామి, నర్సింహ, వెంకటేశం, పాపయ్య, శంకర్ , అనిత, బుజ్జమ్మ మైసమ్మ లక్ష్మి, జయమ్మ, మైసమ్మ, అనిత, శోభ , లక్ష్మి పాల్గొన్నారు.





దివీస్‌లో జాతీయ విద్యుత్ భద్రతా వారోత్సవాలు

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని లింగోజిగూడెం గ్రామంలోని దివీస్ లాబోరేటరీస్ లిమిటెడ్‌లో బుధవారం జాతీయ విద్యుత్ భద్రతా వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు.ఇందులో భాగంగా ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంట్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ ఎం.ప్రకాశ్ దివీస్ పరిశ్రమ విద్యుత్ ఉద్యోగులకు అవగాహన కల్పించారు.విద్యుత్‌కు సంబంధించిన పరికరాలు, ఉపయోగించే విధానం గురించి ఉద్యోగులకు వివరించారు.ఉద్యోగులందరితో ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ డీజీఎం రవిసురేశ్, శివరామకృష్ణ, విద్యుత్ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.



అమ్మనాన్నా అనాథాశ్రమంలో అన్నదానం

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని లింగారెడ్డిగూడెం గ్రామానికి చెందిన తొర్పునూరి రాములుగౌడ్ ప్రథమ వర్థంతి సందర్భంగా బుధవారం పట్టణ కేంద్రంలోని అమ్మానాన్నా అనాథాశ్రమంలోని అనాథలకు అన్నదానం కార్యక్రమం నిర్వహించి, పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మానవతా దృక్పథంతో ప్రతి ఒక్కరూ అనాథలకు సహాయ సహకారాలు అందించి ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో తొర్పునూరి రాందాసుగౌడ్, సీతయ్యగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, వెంకటేశ్‌గౌడ్, సురేశ్‌గౌడ్, పార్థిప్, స్వర్ణభారతి, శివాని, రామేశ్వరి, నిర్మల, లలిత, మీన పాల్గొన్నారు.

కట్ట కృష్ణ సేవలు చిరస్మరణీయం

నవతెలంగాణ-బొమ్మలరామారం

మాజీ సర్పంచ్ కట్టకృష్ణ 7వ వర్ధంతిని బుధవారం మండలకేంద్రంలోని అయిన కుమారుడు కట్ట శ్రీకాంత్‌గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ముఖ్యఅతిథిగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సుదగాని హరి శంకర్‌గౌడ్ వారి సేవలను కొనియాడారు.అనంతరం పార్టీలకతీతంగా కట్ట కృష్ణగౌడ్ విగ్రహానికి పూలమాలలేసి నివాళు లర్పించారు.కార్యక్రమంలో ఎంపీపీ చిమ్ముల సుధీర్‌రెడ్డి, పార్టీ మండలఅధ్యక్షులు పోలగొని వెంకటేష్‌గౌడ్, తాజా మాజీ సర్పంచ్ రాంపల్లి మహేష్‌గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ వైస్‌చైర్మెన్ కుశంగల సత్యనారాయణ, నాయకులు చీర సత్యనారాయణ, బోనకుర మల్లేష్, గణేశ్, నవీన్, జూపల్లి భారత్, రామకృష్ణ, పాచ్చా,రాజేష్ పైలెట్,నరేందర్‌రెడ్డి, భాను, రాజు, పలువురు నాయకులు పాల్గొన్నారు.





నివాళులర్పించిన ఎమ్మెల్యే వేములవీరేశం

నవతెలంగాణ-రామన్నపేట

రామన్నపేట పట్టణంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మోటె శంకరయ్య, మండలంలోని వెల్లంకి గ్రామానికి చెందిన గుంటోజు మధుచారి అనారోగ్యంతో మృతి చెందడంతో బుధవారం ఎమ్మెల్యే వేముల వీరేశం వారి ఇళ్లకు వెళ్లి మృతదేహాలను సందర్శించి పూలమాలలేసి నివాళు లర్పించారు.కుటుంబసభ్యులను పరామర్శించి, ఓదార్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు గంగుల వెంకటరాజూరెడ్డి, పున్న రమేష్, జినుకల ప్రభాకర్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దీన్, పెద్దలు, కూరెళ్ళ నర్సింహాచారి, పున్న నర్సింహ, తాళ్లపల్లి సత్తిరెడ్డి, ఎడ్ల సురేందర్‌రెడ్డి, కాంగ్రెస్ మండలనాయకులు గుత్తా నర్సింహారెడ్డి, జెల్లా వెంకటేశం, మొహమ్మద్ నాసర్, నియోజకవర్గం సేవాదళ్ అధ్యక్షుడు మోటె రమేశ్, గొలుసుల ప్రసాద్, కొమ్ము శేఖర్, లెంకల ప్రవీణ్, కోటసుధాకర్, మోటే మహేష్, మొహమ్మద్ అజార్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
గురువారం | జూన్ 27, 2024 | www.navatelangana.com

రాపోలు మురళి మృతికి సంతాపం



నవతెలంగాణ-నకిరేకల్

కట్టంగూర్ మండలం ఈదులూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు వెంకటనారాయణ సోదరుడు రాపోలు మురళి మృతి చెందారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ మృత దేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

ఎంపీ చామలకు శుభాకాంక్షలు



నవతెలంగాణ-తిరుమలగిరి

ఢిల్లీలో భువనగిరి పార్లమెంట్ సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేసిన చామల కిరణ్ కుమార్ రెడ్డిని వెస్ట్రెన్ కోర్ట్ హోటల్‌లో ఎన్ఎస్‌యుఐ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు కందుకూరి అంబేద్కర్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ జనగామ జిల్లా అధ్యక్షులు అభి గౌడ్, ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వినయ్ పటేల్, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి సందీప్ యాదవ్, ఇబ్రహీంపట్నం నియోజకవర్గ అధ్యక్షులు నంద కిషోర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం గ్యారంటీ పథకాలను అమలుచేయాలి

- ఐద్వా రాష్ట్ర ప్రధానకార్యదర్శి మల్లు లక్ష్మీ

నవతెలంగాణ-చౌటుప్పల్



ఎన్నికల ముందు కాంగ్రెస్‌మేనిఫెస్టోలో పెట్టిన ఆరు గ్యారంటీ పథకాలను అమలుచేస్తామని చెప్పి ప్రస్తుతం మూడు పథకాలు అమలైనందుకు సంతోషం, మిగిలిన గ్యారంటీ పథకాలను అమలుచేయాలని ఐద్వా రాష్ట్ర ప్రధానకార్యదర్శి మల్లు లక్ష్మీ ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. బుధవారం పట్టణకేంద్రంలోని కందాల రంగారెడ్డి స్మారక భవనంలో అవ్వారు రామేశ్వరి అధ్యక్షతన ఐద్వా జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. వ్యవసాయ కార్మికులకు ప్రతి సంవత్సరం రూ.12వేలు ఇవ్వాలని, పదేండ్ల నుండి కొత్త రేషన్‌కార్డులు, ఆసరా పింఛన్లు ఇవ్వలేదని, వెంటనే అర్హులైన వారందరికి ఇవ్వాలని డిమాండ్‌చేశారు. పేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు ఇవ్వాలని, గృహలక్ష్మీ పథకం కింద ఇంటి నిర్మాణం కోసం రూ.5లక్షల ఆర్థికసాయం చేయాలన్నారు. ఐద్వా జిల్లా కార్యదర్శి బట్టుపల్లి అనురాధ మాట్లాడుతూ ఐద్వా, డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రభుత్వా స్పత్రుల్లో, ఐద్వా, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీ గురుకుల పాఠశాలల్లో సర్వేలు నిర్వహించి, అధికారులకు వినతిపత్రాలివ్వాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు దోనూరి నిర్మల, కోశాధికారి కల్లూరి నాగమణి, జిల్లాకమిటీ సభ్యులు బత్తుల జయమ్మ, దొడ్డి ఆండాలు, దయ్యాల లక్ష్మీ పాల్గొన్నారు.

ధరణి దరఖాస్తుల పరిష్కారంలో జాగ్రత్తలు అవసరం

- ప్రతిరోజు మండలాల వారీగా ఫైళ్ల తనిఖీ
- కలెక్టర్ నారాయణరెడ్డి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



ధరణి దరఖాస్తుల పరిష్కారంలో తప్పులు చేయకుండా జాగ్రత్తగా చేయాలని కలెక్టర్ సి.నారాయణరెడ్డి తహసిల్దారులను ఆదేశించారు. ధరణి దరఖాస్తుల పరిష్కారంపై బుధవారం ఆయన టెలికా న్ఫరెన్స్ నిర్వహించారు. ప్రతి దరఖాస్తుకు ఆర్ఎస్ఆర్‌ను క్షుణ్ణంగా పరిశీలించాలని, ఎక్కడైనా కుటుంబ తగాదాలకు సంబంధించి సమస్య వచ్చిన ట్లయితే తప్పనిసరిగా ఆధారాలతో సహా నమోదు చేయాలని చెప్పారు. ప్రజావాణి కార్యక్రమంలో భూములకు సంబంధించి వచ్చిన దరఖాస్తులు వచ్చే శనివారం నాటికి పరిష్కరించాల్సిందిగా ఆదేశించారు. సర్వేకి సంబంధించి ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను ప్రత్యేకంగా వేరు చేసి సర్వే ల్యాండ్ రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్‌తో, రెవెన్యూ అదనపు కలెక్టర్ ద్వారా 15 రోజుల్లో వాటిని పరిష్కరిం చేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. ధరణి దరఖాస్తులకు సంబంధించి ప్రతిరోజు కొన్ని మండలాల వారిగా ఫైళ్లను తనిఖీ జరుగుతున్నదని, ఇప్పటివరకు రెండు డివిజన్లలోని ఆయా మండలాల వారిగా ఫైళ్లు తనిఖీ చేయడం పూర్తయిందన్నారు. తక్కిన డివిజన్లలో సైతం అదే విధంగా పరిశీలించనున్నట్టు తెలిపారు. ఆ విధంగా తహసీల్దారులు సంసిద్ధంగా ఉండాలని సూచించారు. ధరణి దరఖాస్తుల పరిష్కారం పై మండ లాల వారిగా తీసుకుంటున్న చర్యలను రెవెన్యూ అదనపు కలెక్టర్ జె .శ్రీనివాస్ జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఈ టెలికాన్ఫరెన్స్‌లో ఆర్డీవోలు, తహసీల్దార్లు పాల్గొన్నారు.

ఎంపీ సభ్యత్వాన్ని రద్దు చేయండి

నవతెలంగాణ-నకిరేకల్

హైదరాబాద్ లోక్ సభ సభ్యుడు, ఎంఐఎం పార్టీ అధ్యక్షులు అసదుద్దీన్ ఓవైసీ పార్లమెంటు సభ్యులుగా ప్రమాణం చేస్తున్న సమయంలో జై పాలస్తీనాను నేంబోధించడం రాజ్యాంగ విరుద్ధమని బీజేపీ నాయకులు గోరి ప్రభాకర్ పేర్కొన్నారు. భారతదేశ చట్టసభలలో సభ్యత్వం కలిగిన వారు ఏ సమయములోనైనా విదేశీ విధేయత ఉన్నట్టు కనబరచిన లేదా కట్టుబడి ఉన్నట్లు ప్రకటించిన అతని సభ్యత్వం రద్దు చేయబడుతుందని తెలిపారు.లోకసభ సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేయు సమయంలో తోటి సహచర సభ్యులు అందరి ముందు విదేశీ విధేయత ప్రకటించినందున అతనిని వెంటనే లోకసభ సభ్యునిగా రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

మెరిట్ లిస్టులో అభ్యంతరాలకు అవకాశం

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ, నల్లగొండ పరిధిలోని నేషనల్ హెల్త్ మిషన్ పరిధిలో ఖాళీగా ఉన్న స్టాఫ్ నర్స్ (20), ఫార్మసిస్ట్ (2), ఆయూష్ ఫార్మసిస్ట్ (4), పోస్టుల కు సంబంధించిన ప్రొవిజనల్ మెరిట్ లిస్ట్ ను www.nalgonda.telangana.gov.in, అదేవిధంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయ నోటీస్ బోర్డు పై ఉంచబడినట్లు ఇన్చార్జి డిఎంహెచ్ఓ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి బుధవారం ఒక ప్రకటనల తెలిపారు. ప్రొవిజనల్ మెరిట్ లిస్ట్ పై ఏమైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే ఈనెల 29 సాయంత్రం 5 గంటల లోపు అభ్యంతరాలను లిఖితపూర్వకంగా రాసి డీఎంహెచ్వో కార్యాలయంలో అందజేయాలని పేర్కొన్నారు. పూర్తి వివరాలకు 9052813786 ను సంప్రదించాలని తెలిపారు.

కనగల్ పీహెచ్‌సీలో మందుల కొరత తీర్చాలి

- ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి

నవతెలంగాణ-నల్లగొండ



నిత్యం నిరుపేదలు కనగల్లు ప్రభుత్వ ఆసుపత్రికి వస్తున్నారని తీవ్రమైన మందుల ఉందని వెంటనే అవసరమైన మందులు సరఫరా చేయాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి డిమాండ్ చేశారు. మంగళవారం సంఘం ఆధ్వర్యంలో పీహెచ్‌సీలో సమగ్ర సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సరైన వసతులు లేవు. సిబ్బంది తక్కువగా ఉన్నారన్నారు. రోజుకు 70 మంది ఓపి చూస్తున్నప్పటికి అన్ని రోగాలకు సంబంధించిన మందులు లేవన్నారు. బాత్రూంల సమస్య ఉందని, నైటు వాచ్మెన్ , స్వీపర్ లేరని తెలిపారు. పర్మెంటు వాళ్లను కేటాయించాలని కోరారు. ఆస్పత్రికి ఒక అంబులెన్స్‌ను కేటాయించాలని, ఇక్కడే డెలివరీలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐద్వా మండల కార్యదర్శి ఎస్కె సుల్తానా, లలిత, సునీత, మంజుల, లింగమ్మ తదితరులు పాల్గొన్నారు.

హోటల్ మేనేజ్‌మెంట్ సిబ్బందికి శిక్షణ

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

తెలంగాణ ప్రభుత్వం, కార్మిక, ఉపాధి, శిక్షణ కర్మాగారాల శాఖ కింద రిజిస్టర్డ్ రిక్రూట్మెంట్ ఏజెన్సీ (తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్పవర్ కంపెనీ లిమిటెడ్) జపాన్లో స్పెసిఫైడ్ స్కిల్డ్ వర్కర్స్ కింద పనిచేసేందుకు అర్హత కలిగిన హోటల్ మేనేజ్ మెంట్ సిబ్బందికి శిక్షణ, నియామకం కోసం ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని జిల్లా ఉపాధి కల్పన అధికారి ఎస్. పద్మ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.జపాన్ లోని హాస్పిటాలిటీ రంగం లో నైపుణ్యం కలిగినిన నిపుణుల కోసం పెరుగుతున్న డిమాండ్ కు ప్రతి స్పందనగా నెలకు 1 లక్ష నుండి 1.5 లక్షల వరకు జీతం, ప్యాకేజీతో ఆకర్షణీయమైన ఉద్యోగ అవకాశాలు ఉన్నాయనీ, సురక్షితమైన, చట్టబద్ధమైన వలస మార్గాల ద్వారా రిక్రూట్ మెంట్ ప్రక్రియను సులభతరం చేయడంలో టామ్ కం అభ్యర్థులకు సహాయం చేస్తుందని తెలిపారు. ఉద్యోగాలకు అర్హత సాధించడానికి అభ్యర్థులు తప్పనిసరిగా హోటల్ మేనేజ్ మెంట్ డిప్లొమా లేదా డిగ్రీ ని కలిగి ఉండాలనీ, లేదా పరిశ్రమలో ఎఫ్ అండ్ బి గా అనుభవం కలిగి ఉండాలన్నారు.జపనీస్ బాషపై రెసిడెన్షియల్ శిక్షణ, జపాన్ లో పని చేయాడానికి అవసరమైన అదనపు వృత్తిపరమైన నైపుణ్యాలు ఎంపిక చేయబడిన అభ్యర్థులకు తరువాత అందించబడతాయనీ పేర్కొన్నారు.ఆసక్తి మరియు అర్హత గల అభ్యర్థులు TOMCOM వెబ్ సైట్ లేదా మొబైల్ యాప్ లో నమోదు చేసుకోవాలని మరింత సమాచారం కోసం TOMCOM 8125251408 సంప్రదించలన్నారు.



ఆలేరు ఉన్నత పాఠశాలను సందర్శించిన మున్సిపల్ చైర్మెన్

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలను మున్సిపల్ చైర్మెన్ వస్పరి శంకరయ్య బుధవారం సందర్శి ంచారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన పథకం వివరాలను,మౌలిక వసతుల గూర్చి ప్రధానోపాధ్యాయులు దాసరి మంజులను అడిగి తెలుసుకున్నారు.నూతన అడ్మిషన్ల గురించి ఆరా తీశారు.ఈ విద్యా సంవత్సరంలో ఉత్తమ ఫలితాలు సాధించడానికి ఉపాధ్యాయులు అందరూ కృషి చేయాలని కోరారు.నూతనంగా పాఠశాల విధులలో చేరిన ఉపాధ్యాయులకు స్వాగతం పలికారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మెన్ శంకరయ్యను పాఠశాల పక్షాన ఉపాధ్యాయులు సత్కరించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు యోగేశ్వర్‌రావు, ఎన్‌సీసీ అధికారి దూడల వెంకటేష్,డా.పోరెడ్డి రంగయ్య, రావుల సత్యనారాయణరెడ్డి, పసుపులేటి నరేంద్ర స్వామి, సైదులు, సత్యనారాయణ, స్వర్ణలత, వేణు, మీరా,సీఆర్పీ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

విద్యా వ్యాపారాన్ని అరికట్టాలని వినతి

నవతెలంగాణ-బీబీనగర్

మండలకేంద్రంతో పాటు మండలవ్యాప్తంగా ఉన్న ప్రయివేట్ పాఠశాలలో విద్య పేరుతో వ్యాపారాన్ని నిర్వహిస్తున్న పాఠశాలల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మండల విద్యాధికారి కార్యాలయంలో సహాయసమాచార అధికారి శ్రావణ్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ విద్యా అనేది అంగట్లో సరుకుగా మారుస్తూ విద్యార్థుల తల్లిదండ్రుల నుండి రూ.లక్షల్లో ఫీజులు వసూలు చేస్తున్నాయని విమర్శించారు.ప్రయివేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో విద్యాసంస్థల ఫీజు చట్టం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వస్కూళ్లలో సరిపడా మౌలిక సౌకర్యాలు కల్పించడం లేదన్నారు.ఈ చట్టం ప్రకారం ఎస్సీ, ఎస్టీ,బీసీ విద్యార్థులకు ప్రయివేట్ పాఠశాలలో 25 శాతం ఫీజు రాయితీ ఇవ్వాలని కోరారు.వినతిపత్రం అందజేసిన వారిలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు పవన్, మండల కమిటీ సభ్యులు గౌతం, పవన్, దీక్షిత్,వంశీ, అఖిల్ తదితరులు ఉన్నారు.



సేవా భావం కల్గిన వ్యక్తి డాక్టర్ రాంమూర్తి

- ఘనంగా జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-సూర్యాపేట

వైద్య రంగంలో ఎన్నో సేవలు చేసి ప్రజల మన్నలను పొందిన సేవా తత్పరుడు, సేవా భావం కల్గిన వ్యక్తి, సీనియర్ వైద్యులు, శ్రీ కృష్ణ యాదవ్ సంఘం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ రాంమూర్తి యాదవ్ అని పలువురు పేర్కొన్నారు. ఆయన జన్మదిన వేడుకలు మంగళవారం రాత్రి స్థానిక తన నివాసం వద్ద అభిమానుల మధ్య ఘనంగా నిర్వహించారు. అనంతరం పలువురు రాజకీయ నాయకులు కేక్ కట్ చేసి శాలువ లతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు పెద్దిరెడ్డి రాజా, షఫీ ఉల్లా, గట్టు శ్రీను, వల్దాస్ దేవేందర్, సూరన్న, ఫారుక్, సాజిత్ ఖాన్, భైరబోయిన శ్రీనివాస్, తండు శ్రీను, నేరెళ్ల మధు, గిరి, యడ్ల వీరమల్లు, అబ్దుల్ రహీం తదితరులు పాల్గొన్నారు.

చెరువుల్లో మట్టి మాయం



- చక్రం తిప్పుతున్న మట్టి దళారులు
- పట్టించుకోని అధికారులు

నవతెలంగాణ-కోదాడరూరల్

చెరువులో మట్టి రైతుల పొలాల్లో తోలుకోమని సంబంధిత అధికారులకు మంత్రి ఆదేశించిన విషయం తెలిసిందే. అయితే దాన్నె ఆసరాగా చేసుకొని కొంతమంది మట్టి మాఫియా దళారులు చెరువులో మట్టి లోతుగా తీసి వేంచర్లకు, బయటకు అమ్ముకుంటు సొమ్ము చేసుకుంటున్నారు. కాగా సూర్యాపేట జిల్లా కోదాడ, అనంతగిరి మండలాల్లో విచ్చలవిడిగా రెచ్చిపోతూ మట్టి మాఫియా అడ్డు అదుపు లేకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. రోడ్లన్నీ గుంతల మయంగా మారాయని దీనిపై ఎవరూ పట్టించుకోవడం లేదని పలువురు వాపోతున్నారు. దుమ్ము, ధూళితో వాహన దారులకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. గత ప్రభుత్వంలోనూ విచ్చలవిడిగా గుట్టలను సైతం పిండి చేసి అమ్ముకొని సొమ్ము చేసుకున్న వార్తలు విన్నాం. కాంగ్రెస్ ప్రభుత్వంలోనూ అదే తరహాలో మట్టి మాఫియా చెలరేగుతుందనే మాటలు వినిపిస్తున్నాయి. ఇకనైనా అధికారులు ఎలాంటి చర్యలు చేపడతారో వేచి చూడాలి. కోదాడ మండలంలోని గుడిబండ, తమ్మర బండపాలెం, దొరకుంట, గణపవరం, నల్ల బండ గూడెం గ్రామాలు కాగా.. అనంతగిరి మండలంలోని అనంతగిరి, కృష్ణాపురం, అమీనాబాద్, పాలవరం గ్రామ శివారులో ఉన్న చెరువులలో మట్టిని అక్రమార్కులు అక్రమంగా అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నారు. చెరువులో మట్టి మూడు మీటర్లు ఎత్తాల్సి ఉండగా మట్టి దళారులు ప్రభుత్వ నిబంధనలను తుంగల తొక్కి ఎనిమిది మీటర్ల పైబడి లోతుతీసి ప్రమాదాలకు నిలువెత్తు సాక్ష్యంగా ఈ చెరువు మారబోతున్నాయని స్థానికులు అంచనాలు వేస్తున్నారు. రాబోయే వర్షాకాలంలో ఈ చెరువులు నిండి మూగజీవాలు మంచినీటి కొరకు వెళ్లిన ప్రమాదవశాత్తు మనుషులు కాలుజారి పడిన ప్రాణ నష్టం జరిగే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. అనంతగిరి మండల కేంద్రానికి రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న కృష్ణాపురం చెరువు అత్యంత ప్రమాదకరంగా మారబోతుందని స్థానికులు భావిస్తున్నారు. అయితే ఈ చెరువులోని మట్టిని పవర్ మేక్ సంస్థ వారు హైవే రోడ్డుకు తీసుకువెళ్లడం, అది కూడా అత్యంత లోతుగా తీయడం వల్ల, చెరువు పక్కనే రహదారి ఉండడంతో చెరువుకు ఎలాంటి రక్షణ కవచం లేకపోవడం వలన, అటుగా వెళ్లే వాహనదారులకు ఇబ్బందులు కలగవచ్చునని, అలాగే వర్షాకాలంలో చెరువు నుండి మూగజీవాలకు రక్షణ లేకుండా పోయిందని స్థానికులు చెబుతున్నారు. అధికారులు స్పందించి చెరువులను కాపాడాలని ప్రజలు కోరుకుంటున్నారు.

ప్రభుత్వ కార్యకలాపాల్లో మహిళా సంఘాలది చురుకైన పాత్ర

- జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



గ్రామస్థాయిలో మహిళ స్వయం సహాయక సంఘాలు ప్రభుత్వ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనాలని, బ్యాంకు రుణాలతో కొత్త కొత్త కార్యక్రమాలు చేపట్టి ఆర్థికంగా పైకి ఎదగాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అన్నారు. బుధవారం అయన నల్గొండ జిల్లా కేంద్రంలోని జిల్లా సమాఖ్య భవనంలో పేదరిక నిర్మూలన కార్యక్రమాలపై మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులతో సమీక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాలకు పెద్దపీట వేస్తున్నదని, ఇందులో భాగంగానే మహిళా సంఘాలకు పాఠశాల విద్యార్థుల యూనిఫామ్ కుట్టే బాధ్యతను అప్పగించిందని, అంతేకాక క్యాంటీన్ల నిర్వహణ, ఇతర వ్యాపారాల వంటి వాటిని సైతం అప్పగించడం జరుగుతున్నదని, అందువల్ల మహిళా సంఘాల సభ్యులు వీటిలో ఇంకా ప్రావీణ్యం సంపాదించి ఆర్థికంగా పైకి రావాలని కోరారు. ప్రత్యేకించి నల్గొండ జిల్లాలో అవకాశం ఉన్న వనరుల ఆధారంగా మండలాల వారీగా యూనిట్లను ఏర్పాటు చేసుకొని వ్యాపారం ద్వారా పైకి ఎదగాలని తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాల పనులను మహిళా సంఘాలకు అప్పగించడం జరిగిందని, వాటిలో పనులు త్వరగా పూర్తి చేయడంతో పాటు, నాణ్యత ఉండేలా చూడాలని అన్నారు. గ్రామ స్థాయిలో విద్య, వైద్యంపై మహిళా సంఘాలు ఎక్కువ దృష్టి కేంద్రీకరించాలని, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి.పూర్ణచంద్ర, డిఆర్డివో నాగిరెడ్డి మాట్లాడారు. ఈ సమావేశంలో జిల్లా సమాఖ్య ప్రతినిధులు, మహిళలు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ సేవలను మరింత విస్తరించాలి

- మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట



లయన్స్ క్లబ్ సేవలను మరింత విస్తరించాలని మాజీ మంత్రి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాంరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక పబ్లిక్ క్లబ్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన లయన్స్ క్లబ్ సూర్యాపేట 51వ కార్యవర్గ ప్రమాణస్వీకారోత్సవంలో ఆయన మాట్లాడారు. లయన్స్ క్లబ్ ద్వారా ప్రజలకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తూ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న క్లబ్ సభ్యులను అభినందిస్తూ నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా లయనక్లబ్ అధ్యక్షులుగా కొండపల్లి లక్ష్మారెడ్డి, సెక్రటరీగా వెంపటి శభరీనాథ్, కోశాధికారిగా మీలా వంశీలచే ప్రమాణస్వీకారం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త మీలా మహదేవ్, ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, కొప్పుల వేణారెడ్డి, కౌన్సిలర్ కక్కిరేణి శ్రీనివాస్, లయన్స్ క్లబ్ పాస్ట్ మల్టిపుల్ కౌన్సిల్ చైర్మన్ జై జగన్మోహన్‌రెడ్డి, గోలి అమరేందర్‌రెడ్డి, లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ గుడిపూరి వెంకటేశ్వర్‌రావు, డిస్ట్రిక్ట్ కో-ఆర్డినేటర్ గండూరి కృపాకర్, జోన్ చైర్మన్ దేవిరెడ్డి రవిందర్‌రెడ్డి, రంగు దిలీప్ కుమార్, బెజగం ఫణికుమార్, రాచకొండ శ్రీనివాస్, ఫిరోజ్ కుమార్‌తో పాటు ఇతర సభ్యులు, ప్రముఖులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలి

- గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ గ్రహీత డా. పెండెం కృష్ణ కుమార్

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



పర్యవరణ పరి రక్షణ కోసం, ప్లాస్టిక్ రహిత సమాజము కొరకు క్లాత్ బ్యాగ్ లను వాడాలని, నీటిని పొదుపు గా వాడటం, మొక్కలు నాటి సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ నాలుగు సార్లు పొందిన సమాజ సేవకులు, ప్రముఖ కళాకారులు, రచయిత డా. పెండెం కృష్ణ కుమార్ అన్నారు. బుధవారం ఆయన జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ కు క్లాత్ బ్యాగులను అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాష్ట్రపతి ద్రౌపది మురుము ప్రత్యేకంగా ఢిల్లీ లోని రాష్ట్రపతి భవన్ నందు అరగంట సమావేశం చేస్తున్న సేవలకు అభినందించారనీ తెలిపారు. ఇప్పటికే 333 పాత్రల్లో తాను నటించినట్లు పేర్కొన్నారు. అంతేకాకుండా ఎన్నో ప్రభుత్వ పాఠశాలలో, డెఫ్ అండ్ డాం, బ్లైండ్ పాఠశాల లో అవసరమైన సామగ్రినీ సొంత నిధులతో అందించానని, రక్త దానాలు, చలివేంద్రాలు, అన్నదానాలు, మెడికల్ కాంప్ లు వంటి ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

గ్రామపంచాయతీ కార్యదర్శులు బాధ్యతగా వ్యవహరించాలి

నవతెలంగాణ-చండూరు



గ్రామాల్లో సర్పంచులు లేనందున పంచాయతీ కార్యదర్శులు ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఎంపీపీ అవ్వారి గీత శ్రీనివాస్, జడ్పిటిసి కర్నాటి వెంకటేశం సూచించారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ మంచినీటి ఎద్దడి తలెత్తకుండా చూసుకోవాలన్నారు. అలాగే పారిశుద్ధ సమస్యలు పరిష్కరించాలన్నారు. గ్రామపంచాయతీలకు ప్రభుత్వం నుంచి నిధులు లేనందున ఇంటి పన్నులు వసూలు చేసుకుని గ్రామ పంచాయతీలకు ఆదాయాలను సమకూర్చాలని సూచించారు. గత ప్రభుత్వంలో మంజూరైన లింకు రోడ్లను ఇప్పుడున్న ప్రభుత్వం పూర్తి చేయాలన్నారు. పలువురు కార్యదర్శులు మాట్లాడుతూ గ్రామపంచాయతీల్లో నిధులు లేనందున సిబ్బందికి సైతం వేతనాలు ఇవ్వలేని పరిస్థితి ఉందన్నారు. కార్యక్రమంలో సూపరిటెండ్ మనోహర్, ఆర్డబ్ల్యుఎస్ ఏఈ రామచంద్రం, ఏపీవో శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధిహామీ సిబ్బంది, ఆర్డబ్ల్యుఎస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు పాటించని ప్రయివేట్ ఆసుపత్రులు సీజ్

- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కోటాచలం

నవతెలంగాణ-సూర్యాపేట



అర్హత గల డాక్టర్లు లేకుండా, అగ్నిమాపక భద్రతా నియమాలు ఉల్లంఘించిన ఆస్పత్రుల యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకుంటామని, వెంటనే ఆసుపత్రులను సీజ్ చేస్తామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కోటాచలం హెచ్చరించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రయివేటు ఆసుపత్రులపై ఆయన ఆకస్మిక తనిఖీ చేసి నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న నాలుగు ఆసుపత్రులను సీజ్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కొత్త బస్టాండ్ పక్కన ఉన్న శ్రీ చెస్ట్ హాస్పిటల్, నక్షత్ర హాస్పిటల్, శ్రీ సూర్య హాస్పిటల్, సాయి కీర్తన ప్రయివేట్ ఆస్పత్రులలో డాక్టర్లు లేరని, ప్రభుత్వ డాక్టర్లు కన్సల్టెంట్‌గా పనిచేస్తున్నారని, ప్రభుత్వ డాక్టర్ల పేరు మీద నమోదైన ఆసుపత్రుల రిజిస్ట్రేషన్ రద్దు చేస్తామని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులలో పనిచేస్తున్న డాక్టర్లు విధిగా వారు నిర్వహించే ప్రయివేటు హాస్పిటల్‌లు, పనిచేసే వేళలు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి తెలియచేయాలని సూచించారు. ఉల్లంఘించిన వారిపై ప్రభుత్వానికి నివేదించనున్నట్లు తెలిపారు. చట్టపర నిబంధనలు ఉల్లంగించిన వారిపై ముందస్తు నోటీసు ఇవ్వకుండానే సీజ్ చేస్తామని హెచ్చరించారు. రెండు రోజులలో జిల్లాలోని ప్రయివేటు ఆసుపత్రిలోని అగ్నిమాపక భద్రతా సర్టిఫికెట్, బయో మెడికల్, పొల్యూషన్ కంట్రోల్ సర్టిఫికెట్లు సమర్పించాలని, గతంలో కూడా పత్రికా ముఖంగా విజ్ఞప్తి చేసినప్పటికి స్పందన కొరవడిందని పేర్కొన్నారు. ఆశించిన మేరకు ప్రయివేట్ ఆస్పత్రులు స్పందించలేదని, చట్టపరంగా చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

డ్రైవర్ కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-హుజూర్ నగర్

ఇటీవల రైస్ మిల్లు డ్రైవర్ తురక కొండలు అనారోగ్యంతో మరణించగా.. బుధవారం ఆయన భార్య నాగమణికి రైస్ మిల్ డ్రైవర్స్ ఆల్ ట్రేడ్ యూనియన్ నాయకుల ఆధ్వర్యంలో ఐఎన్‌టియుసి రాష్ట్ర కార్యదర్శి ఎరగని నాగన్న చేతుల మీదుగా రూ.63 వేలను అందించారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ కెవి నాయకులు పచ్చిపాల ఉపేందర్ సిఐటి యునాయకులు పర్వతాలు మాట్లాడుతూ రైస్ మిల్ డ్రైవర్లకు కార్మిక యూనియన్ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టియుసి నియోజకవర్గం అధ్యక్షుడు బెల్లంకొండ గురువయ్య నాయకులు సలికంటి జానయ్య సల్వాది సైదులు సుబ్బారావు బాలకృష్ణ చింతకాయల రాము మేకపోతుల వీరబాబు బండ వెంకట్ రెడ్డి వీరబాబు కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

నిరు పేదలకు అండగా నివేదితారెడ్డి..!

నవతెలంగాణ-పెద్దవూర

నల్గొండ జిల్లా,నాగార్జునసాగర్ నియోజకవర్గం,పెద్దవూర మండలం సాగర్ మున్సిపాలిటీకి చెందిన బండారు శ్రీనివాస్ బుధవారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకొనిఆ కుటుంబానికి అండగాఎస్ఎస్ ఆర్ ఫౌండేషన్ ఛైర్మెన్, బీజెపి నాగార్జున సాగర్ నియోజకవర్గం ఇన్‌చార్జి కంకణాల నివేదిత రెడ్డి అంత్యక్రియలు అనంతరం భోజనాలు పంపించారు. ఆర్థికంగా ఇబ్బందివున్న నిరుపేద కుటుంబాలకి తన ఫౌండేషన్ ఎల్లపుడు అన్నదానం చేయడానికి సిద్ధంగా ఉంటుందని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.



రాజపేట పాలసొసైటీ చైర్మెన్‌గా సందుల భాస్కర్‌గౌడ్

నవతెలంగాణ-రాజపేట

రాజపేట మండల కేంద్రంలోని మదర్‌డెయిరీ పరిధిలోని పాల సొసైటీ చైర్మెన్‌గా సందుల భాస్కర్‌గౌడ్ ఎన్నికయ్యారు. బుధవారం జరిగిన చైర్మెన్ ఎన్నికల్లో బీఆర్ఎస్ మండల సెక్రెటరీ జనరల్ సందుల భాస్కర్‌గౌడ్ ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి చెప్పారు. నూతన డైరెక్టర్లుగా అమ్మపురం పద్మ, చెలిమలపల్లి నాగరాజు ఎన్నికయ్యారు. బీఆర్ఎస్ నాయకులతో పాటు కాంగ్రెస్,బీజేపీ, ఇతర పార్టీల నాయకులు ఎన్నికకు కృషి చేసినందుకు ఆయనకు కృతజ్ఞతలు చెప్పారు. అనంతరం సందుల భాస్కర్‌గౌడ్‌ను పలువురు ప్రజాప్రతినిధులు, అన్ని పార్టీల నాయకులు డైరెక్టర్లు, పాడి రైతులు పలువురు అభినందించి సత్కరించారు.



గుణాత్మక విద్యయే ప్రభుత్వ టీచర్ల పనితీరుకు కొలమానం

- కలెక్టర్ సి.నారాయణరెడ్డి

నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్

అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా చేపట్టిన పనులను జూలై 1లోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి ఆదేశించారు. బుధవారం ఆయన కలెక్టర్ కార్యాలయం నుండి విద్యాశాఖ కార్యక్రమాలపై విద్యాశాఖ అధికారులు, ఇంజనీరింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. స్వయం సహాయక మహిళా సంఘాలకు విద్యార్థుల యూనిఫామ్ కుట్టే బాధ్యతను అప్పజెప్పడం జరిగిందని, రెండవ జత నాణ్యతతో పద్ధతి ప్రకారం స్వయం సహాయక సంఘాలు అప్పగించాలన్నారు. హెడ్మాస్టర్లు గ్రామస్థాయిలో గ్రామపంచాయతీ బృందంతో కలిసి పని చేయాలని ఆదేశించారు. ముందస్తు సెలవు లేకుండా ఎట్టి పరిస్థితులలో విధులకు గైర్హాజరు కారాదని, ఒకవేళ గైర్హాజరైతే సస్పెండ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఉపాధ్యాయులు పాఠశాలకు ఆలస్యంగా వచ్చిన, లేదా పాఠశాల సమయానికంటే ముందే వెళ్లిపోయినా సంబంధిత ప్రధాన ఉపాధ్యాయులదే బాధ్యతన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల పనులలో భాగంగా పనుల కోసం అడ్వాన్సులు సైతం ఇవ్వడం జరిగిందని, ఈ విషయంపై అందరూ హెడ్మాస్టర్లు, సంబంధిత అసిస్టెంట్ ఇంజనీర్లు, అమ్మ ఆదర్శ పాఠశాలకమిటీలు దృష్టి సారించి జూలై 1 నాటికి పనులు పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. భవిష్యత్తులో పిల్లలు మంచి స్థానంలో ఉండేలా టీచర్లు కృషి చేయాలని అన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి, డిపిఓ మురళి, మిషన్ భగీరథ పర్యవేక్షక ఇంజనీర్ వెంకటేశ్వర్లు, పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ భూమన్న, టీఎస్ ఎంఐడిసి ఇంజనీర్లు, జిల్లా కేంద్రంలో హాజరుకాగా, అన్ని మండలాల నుండి ఎంఈఓ లు, ఇంజనీరింగ్ అధికారులు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.



వేతనాలు విడుదల చేయకపోతే సమ్మెకు దిగుతాం

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న గ్రామ పంచాయతీ కార్మికుల వేతనాలు వెంటనే విడుదల చేయక పోతే సమ్మెకు దిగుతామని సీఐటీయూ జిల్లా కార్యదర్శి, గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. బుధవారం గ్రామ పంచాయతీ కార్మికుల వేతనాలు వెంటనే మంజూరు చేయాలని, మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, కేటగిరి వైజ్‌గా వేతనాలు అమలు చేయాలని, రాజకీయ వేధింపులు ఆపాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో జరుగుతోన్న గ్రామ పంచాయతీ కార్మికుల ధర్నాలో భాగంగా సూర్యాపేట జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు వందలాది మంది కార్మికులతో ముట్టడి కార్యక్రమం చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్‌కి విన్నతీ పత్రం అందజేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న పారిశుద్ధ్య కార్మికులకు అరకొర వేతనాలు కూడా నెలనెలా ఇవ్వకుండా ప్రభుత్వము పది నెలలు కూడ ఇవ్వకుండా ఆపితే గ్రామ పంచాయతీ కార్మికులు ఎలా బ్రతకాలో ప్రభుత్వమే చెప్పాలని నెమ్మాది డిమాండు చేశారు. నూతన ప్రభుత్వము ఏర్పడి 6 నెలలు అవుతోందని, ఇన్ని రోజులు వేతనాలు రాకున్నా భరించామని ఇక తట్టుకొనే శక్తి కార్మికుల దగ్గర లేదన్నారు. గ్రామ పంచాయతీ సర్పంచ్ లు పదవీ కాలం దగ్గర పడుతుందని గ్రామ పంచాయతీ వర్కర్స్‌కి ఇవ్వవలసిన జీతాలు కూడ డ్రా చేసుకొని కార్మికుల పొట్టలు కొట్టారని నెమ్మాది వాపోయారు. మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, కనీసం వేతనం 26వేలు ఇవ్వాలని, నేరుగా కార్మికుల అకౌంట్ లోకి వేతనాలు వెయ్యాలని, అర్హత కలిగిన కార్మికులకు పర్మినెంట్ చేయాలనీ, కేటగిరి వైజ్ గా వేతనాలు అమలు చేయాలని, ఆదివారం సెలవులు, పండుగ రోజూ సెలవులు, రెండు జతల బట్టలు, చెప్పులు, కొబ్బరి నూనె ఇవ్వాలని కోరుతూ కలెక్టర్ తేజస్ నందు లాల్ పవర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ధని యాకుల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు చిట్యాల రవి చంద్ర, వెంకటేష్, సీఐటీయూ జిల్లా నాయకులు బచ్చల కూర స్వరాజ్యం, సయ్యద్ రన్ మియా,వెంకన్న, దయానంద్, బిక్షం, రాంబాబు, సైదులు, నారాయణ, గుర్వమ్మ వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.



జులై1న సీపీఐ(ఎం) నియోజకవర్గ స్థాయి శిక్షణా తరగతులు



- సీపీఐ(ఎం) జిల్లాకార్యదర్శివర్గ సభ్యురాలు పాలడుగు ప్రభావతి

నవతెలంగాణ-నల్లగొండ

రాజకీయ చైతన్యంతోనే ప్రజా ఉద్యమాలను ఉధృతం చేయాల్సి ఉందని ఈ నేపథ్యంలో సీపీఐ(ఎం) నల్గొండ నియోజకవర్గ స్థాయి శిక్షణా తరగతులు జులై 1వ తేదీన FCI ఫంక్షన్‌హాల్‌లో నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు పాలడుగు ప్రభావతి తెలిపారు. బుధవారం కనగల్లు మండల కేంద్రంలో వేముల నాగయ్య భవనంలో ఆ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాలకవర్గాలు ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు .ఏకకాలంలో రైతాంగం రుణాలను మాఫీ చేయాలన్నారు. ధరణిలో పేరుకుపోయిన సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. పేదలకు ఇండ్లు ఇండ్ల స్థలాలు ఇచ్చి ఇండ్లు నిర్మించి ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో ఆ పార్టీ మండల కార్యదర్శి కందుల సైదులు మండల కమిటీ సభ్యులు కానుగు లింగస్వామి, ఎస్ కే సుల్తానా, సాయమ్మ ,ముత్యాలు ,రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

నందికొండలో బడ్జెట్, సాధారణ సమావేశం

- బడ్జెట్ సమావేశంలో అంచనావ్యయం రూ.4.92కోట్లకు ఆమోదం
- మొదటిసారి సజావుగా సాగిన సమావేశం

నవతెలంగాణ-నల్లగొండ

నందికొండ మున్సిపాలిటీ కార్యాలయంలోని కౌన్సిల్ హా లులో బుధవారం నిర్వహించిన మున్సిపాలిటీ బడ్జెట్, కౌన్సిల్ సాధారణ సమావేశాలు జరిగాయి. ఆయా సమావేశాలకు చైర్‌పర్సన్ అన్నపూర్ణ,వైస్‌చైర్‌పర్సన్ ఆదాసు నాగ రాణి అధ్యక్షత వహించారు.అనంతరం 2024-25 ఏడాది బడ్జెట్ సమావేశం ఉదయం 10:30 గంటలకు బడ్జెట్ సమావేశం, 12:00 గం లకు సాధారణ సమావేశం నిర్వహించారు. సాధారణ సమావేశంలో డ్రెయినేజీ, వీధిలైట్లు, సీసీరోడ్లు, సిబ్బంది వేతనాలతో కలిపి మొత్తం 42 అంశములపై చర్చించి కౌన్సిల్ సభ్యులు అందరూ ఏకగ్రీవంగా అంగీకరించారు. సమావేశంలో ప్రతిపాదించిన అంచనాల ప్రకారం రూ.4కోట్ల 92లక్షలకు కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదం పొందింది. అనంతరం సాధారణ సమావేశం కొనసాగగా, మొత్తం ఎజెండాలోని 42 అంశాలకు కౌన్సిల్ ఏకగ్రీవ ఆమోదం తెలిపింది. ఈ సమావేశంలో నందికొండ కమిస్నర్ దండు శ్రీను,కౌన్సిలర్లు ఈర్ల రామకృష్ణ, తిరుమలకొండ మోహన్ రావు, శిరీష మోహన్ నాయక్, రమావత్ మంగత నాయక్,నిమ్మల ఇందిరా గౌడ్, రమేష్ జి,మంద రఘువీర్ తదితరులున్నారు.



సినీ, రాజకీయరంగంలో యుగపురుషుడు ఎన్టీఆర్

- మాజీ జెడ్పీ చైర్మెన్ సీడీ రవికుమార్ • ఘనంగా ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ

నవతెలంగాణ-పాలకీడు

సినీ, రాజకీయ రంగాల్లో నెంబర్ వన్‌గా నిలిచిన యుగపురుషునిగా ఎన్టీఆర్ కీర్తించబడ్డారని మాజీ జెడ్పీ చైర్మెన్ సీడీ రవికుమార్, టీడీపీ నల్లగొండ పార్లమెంట్ అధ్యక్షులు కసిరెడ్డి శేఖర్ రెడ్డిలు అన్నారు. గురువారం హుజూర్‌నగర్ నియోజకవర్గం, పాలకీడు మండలం, అలింగాపురం గ్రామంలో వారు ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ చేసి మాట్లాడారు. అనేక సంక్షేమ పథకాలు ఎన్టీఆర్ రాకతోనే ప్రారంభమయ్యాయని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి, నల్లగొండ పార్లమెంటు ప్రధాన కార్యదర్శి మండవ వెంకటేశ్వర్లు గౌడ్, పసుపులేటి సైదులు, మాజీ ఎంపీపీ చెన్నబోయిన సైదులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రౌతు వెంకటేశ్వరరావు, వాణిజ్య సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోడె వాసు, టిఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోశపతి, సీనియర్ నాయకులు చావా వీరభద్రరావు, టిడిపి హుజూర్నగర్ పట్టణ పార్టీ అధ్యక్షులు కొమ్మగాని వెంకటేశ్వర్లు, బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి చల్లా వంశీ, హుజూర్నగర్ మండల పార్టీ అధ్యక్షులు కస్తాల కనకరత్నం, మేళ్లచెరువు చింతలపాలెం, మండల పార్టీ అధ్యక్షులు బాలాజీ నాయక్, మేకల రామారావు యాదవ్, రౌతు కొండలు, హుజూర్నగర్ మండల ప్రధాన కార్యదర్శి తురక గోపి, సైదులు, అలింగపురం గ్రామ నాయకులు, కట్ల నరసింహారావు, డేరంగుల సైదులు, బండ్ల కృష్ణారెడ్డి, శ్రీనివాస్, కోటేశ్వరరావు, మంగయ్య, నగేష్, నాగేశ్వరరావు, రౌతు వీరయ్య, వీరబాబు పాల్గొన్నారు.



కల్యాణలక్ష్మీ పేదలకు గొప్ప వరం

- ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

కల్యాణలక్ష్మీ పేదలకు గొప్ప వరం లాంటిదని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి చెప్పారు.స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం 26 మంది లబ్దిదారులకు మంజూరైన కల్యాణలక్ష్మీ చెక్కులను ఆయన అందజేశారు. పట్టణంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా పరిషత్ చైర్మెన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డితో కలిసి నూతన గదులను ప్రారంభించారు.జూలూరులో ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం భవన నిర్మాణపనులకు శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాడుగుల ప్రభాకర్‌రెడ్డి, జెడ్పీటీసీ కోట పుష్పలత మల్లారెడ్డి,మున్సిపల్ చైర్మెన్ చిట్టిపోలు విజయలక్ష్మి శ్రీనివాస్, వైస్ ఎంపీపీ పాక వెంకటేష్ యాదవ్, ఎంపీడీవో భాస్కర్, తహసీల్దార్ శ్రీకాంత్‌రెడ్డి, పీఏసీఎస్‌చైర్మెన్ కందడి భూపాల్‌రెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మెన్ బాత్క లింగస్వామి, కౌన్సిలర్స్ మోటే రజిత రాజు, బోగ భానుమతి విష్ణు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ గుత్తా వెంకట్‌రెడ్డి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షురాలు బత్తుల మాధవి శ్రీశైలంగౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు పాక మల్లేష్‌యాదవ్, టౌన్ అధ్యక్షులు భారత లవకుమార్ ప్రధాన కార్యదర్శి తోట శ్రీనివాసులు, పాటి సుధాకర్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



జులై 6న అత్యవసర సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

మత్స్య పారిశ్రామిక సహకార సంఘం నల్లగొండ రిజిస్ట్రేషన్ ప్రతిపాదనలు తయారు చేయుటకు గాను ప్రమోటర్ల సర్వసభ్య సమావేశాన్ని జులై 6వ తేదీన ఉదయం 11 గంటలకు జిల్లా కలెక్టరేట్ లోని ఉదయాదిత్య భవన్ లో నిర్వహించనున్నట్లు జిల్లా మత్స్యశాఖ అధికారి వెంకయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి సభ్యులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

బొగ్గు గనుల వేలాన్ని రద్దు చేయాలి

- 29న జిల్లా కలెక్టరేట్ ధర్నాను జయప్రదం చేయండి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్ రెడ్డి పిలుపు

నవతెలంగాణ-సూర్యాపేట

రాష్ట్రంలో బొగ్గు గనుల వేలాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 29న సీపీఐ(ఎం) అధ్వర్యంలో కలెక్టరేట్ ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. బొగ్గు వేలానికి వ్యతిరేకంగా కొట్లాడినట్టు చేస్తూనే బొగ్గువేలానికి బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు సహకరిస్తున్నాయని విమర్శించారు. తిలాపాపం తలా పిడికెడు అన్న విధంగా సింగరేణి కష్టాలకు కారణమవుతూ ప్రజల్ని మోసం చేస్తున్న పార్టీలు డ్రామాలకు స్వస్తి పలకాలని పేర్కొన్నారు. నల్ల బంగారం చుట్టూ రాజకీయాలు చేస్తూ తప్పు మీదంటే మీదని ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటూ అప్పనంగా నల్ల బంగారాన్ని ప్రయివేటు వ్యక్తులకు కట్టబెడుతున్నారని విమర్శించారు. మైన్స్ అండ్ మినరల్ యాక్ట్ సవరణ బిల్లుపై మౌనం వహించిన గత ప్రభుత్వం కేంద్రంపై యుద్ధం చేసినట్టు ప్రకటించుకుని వేలం ముగిసేందుకు సహకరించిందని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం బొగ్గు గనుల వేలంపై కేంద్రంతో పోట్లాడకుండా వేదికపై వినతిపత్రం ఇవ్వడం సరికాదన్నారు. కారు చౌకగా ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటు,కార్పొరేట్ శక్తుల కోసం అప్పగించడం కోసమే పనిచేస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించాలని తెలిపారు. బొగ్గు గనుల వేలాన్ని వెంటనే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

డ్రగ్స్ మహమ్మారితో ఎందరో జీవితాలు చిన్నాభిన్నం

నవతెలంగాణ-చండూరు

డ్రగ్స్ మహమ్మారి ఎందరో జీవితాలను చిన్నాభిన్నం చేస్తుందని చండూరు ఎస్సై సురేష్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం డ్రగ్స్, మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా కు వ్యతిరేక అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా మున్సిపల్ పట్టణంలో బారీ ర్యాలీ నిర్వహించి మత్తు, మాదక ద్రవ్యాల నిషేధం పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలు బానిస కాకూడదు, భవిష్యత్తు కల రాణీయద్దు అని అన్నారు.చెడు వ్యసనాలకు దూరంగా ఉండి లక్ష్య సాధన వైపు పయనిం చాలని, జన్మనిచ్చిన తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా యువత నడుచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు ఎడ్లభిక్షం, వినోద్‌కుమార్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



కర్క ముత్తారెడ్డి స్మారక పురస్కారం అందుకున్న బుచ్చిరెడ్డి

నవతెలంగాణ-నల్గొండ

కనగల్లు మండలంలోని చిన్న మాదారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆంగ్లోపాధ్యాయుడిగా పనిచేస్తున్న ప్రముఖ రచయిత కోమటిరెడ్డి బుచ్చిరెడ్డికి రాష్ట్రస్థాయి కర్క ముత్తారెడ్డి స్మారక కవితా పురస్కారం లభించింది.బుధవారం హైదరాబాద్ లోని రవీంద్ర భారతిలో తెలంగాణ భాషా సంస్కృతిక శాఖ సౌజన్యంతో సామాజిక చైతన్య వేదిక వసుంధర విజ్ఞాన వికాస మండలి 31 వ వార్షికోత్సవం సందర్భంగా జరిగిన కార్యక్రమంలో అదనపు జిల్లా కలెక్టర్ ఏనుగు నరసింహారెడ్డి చేతుల మీదుగా పురస్కారం అందుకున్నారు. రెండు తెలుగు రాష్ట్రాల నుండి వచ్చిన కవితలలో నల్లగొండ జిల్లా నుండి బుచ్చిరెడ్డి రాసిన 'మత సామరస్యం' అనే కవిత ఎంపిక అయ్యింది. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకులు వైద్యుల మధుకర్, తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి బాలాచారి, దక్కన్ ల్యాండ్ సంపాదకులు వేదకుమార్, నాళ్లేశ్వరం శంకరం, కోట్ల వెంకటేశ్వర్ రెడ్డి, ఒద్దిరాజు ప్రవీణ్ కుమార్, పొత్తూరి సీతా రామరాజు, పరంజ్యోతి, కోట కుమార్, జక్కుల దామోదర్, చదువు వెంకట్ రెడ్డి, మమతా కులకర్ణి తదితరులు పాల్గొన్నారు. బుచ్చిరెడ్డికి పురస్కారం లభించడం పట్ల పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలు పద్మ, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, కవులు రచయితలు అభినందనలు తెలిపారు.



'అంకిత భావంతో పనిచేసే ఉపాధ్యాయులే పిల్లలమర్రి పాఠశాలను ఎంచుకోవాలి'

నవతెలంగాణ-సూర్యాపేట

ప్రస్తుతం జరుగుతున్న సాధారణ ఉపాధ్యాయుల బదిలీల్లో అంకితభావంతో ఇంగ్లీష్ మీడియంలో బోధించగల ఉపాధ్యాయులే పిల్లలమర్రి ప్రాథమిక పాఠశాలను ఎంచుకోవాలని స్ఫూర్తి అసోసియేషన్ సభ్యులు మాదగోని ఉపేందర్, పల్స క్రాంతిలు అన్నారు. బుధవారం స్థానిక విద్యాశాఖ కార్యాలయంలో డీఈఓ అశోక్‌కు వినతి పత్రం అందజేసిన అనంతరం వారు మాట్లాడారు. జిల్లా కేంద్రానికి సమీపంలో ఉన్నందున ప్రిఫరెన్షియల్ కేటగిరిలో ఉన్న ఉపాధ్యాయులు పిల్లలమర్రి పాఠశాలను ఎంచుకోవద్దని కోరారు. పాఠశాలలో కాన్సెప్ట్ బేస్డ్, ప్లేవే మెథడ్‌లో బోధన చేయాల్సి ఉంటుదన్నారు. ఈ కార్యక్రమంలో సెక్టరియల్ ఆఫీసర్ దేవరశెట్టి జనార్ధన్ పాల్గొన్నారు.



మృతురాలి కుటుంబానికి సాయం

నవతెలంగాణ-రాజపేట

రాజపేట గ్రామం బంటుగూడెంలో మరణించిన గోలిన నర్సమ్మ కుటుంబానికి స్వాతిచికెన్ సెంటర్ కేదారిగౌడ్ బుధవారం 50 కేజీల బియ్యం అందజేశారు.ఈ కార్యక్రమంలో మిత్రులు మహేందర్‌గౌడ్, నర్సింహులు, స్వామి, చింటూ, మహేష్, ప్రశాంత్, భిక్షపతి, నరేష్, రామచంద్రయ్య, నాగరాజు, వినయ్, నవీన్, కనకయ్య, గణేష్, ప్రశాంత్, కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

సాదాసీదాగా మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ కోలను సునీత వెంకటేష్ అధ్యక్షతన బుధవారం సాదాసీదాగా జరిగింది. చివరి సమావేశానికి కూడా ఎంపీటీసీ సభ్యులు పూర్తిగా హాజరు కాలేదు . ఈ సమావేశంలో పలు శాఖలపై సమీక్షలు నిర్వహించారు .వెలిమినేడు ఎంపీటీసీ దేశ బోయిన స్వరూప నరసింహ మాట్లాడుతూ వెలిమినేడు గ్రామంలో అక్రమంగా వేసిన మిషన్ భగీరథ పైప్ లైన్ విషయంలో ఏఈని నిలదీశారు. ఈ సమావేశం చివరి సమావేశం కావడంతో మండల పరిషత్ అధ్యక్షురాలు, ఎంపిటిసి సభ్యులు ఐదు సంవత్సరాలలో చేసిన అభివృద్ధి పనులను తమకు సహకరించిన అధికారుల సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సుంకరి ధనమ్మ యాదగిరి, మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు మర్ల అలివేలు రామిరెడ్డి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎస్పీ జయలక్ష్మి, తాసిల్దార్ జి కృష్ణ, ఎంపీటీసీలు ,అధికారులు పాల్గొన్నారు.



రఘునాథపురం పాల సొసైటీ చైర్మెన్‌గా వడ్లకొండ రమేశ్

నవతెలంగాణ-రాజపేట

రాజపేట మండలం రఘునాథపురం గ్రామంలో బుధవారం మదర్ డెయిరీ పాల ఉత్పత్తి సహకార సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. రఘునాథపురం మదర్ డెయిరీ పాల ఉత్పత్తి సహకార సంఘం నూతన చైర్మెన్‌గా వడ్లకొండ రమేశ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకో కోగా డైరెక్టర్లుగా రాసూరి కనకరాజు, గోరింకల అంజయ్య, చింతపండు కృష్ణస్వామి, బండ మనీషా, గుర్రంకల కీర్తన, బత్తిని పరశురాములు, కల్వకుంట్ల రాజు గోరింకల సత్యనారాయణలను డైరెక్టర్లుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా వడ్లకొండ రమేష్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో చైర్మెన్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు సంఘం సభ్యులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ సంఘం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా నూతన చైర్మెన్ కు డైరెక్టర్లకు గ్రామ ప్రజలు గ్రామ పెద్దలు, ప్రముఖులు, నాయకులందరికీ శుభాకాంక్షలు అభినందనలు తెలిపారు.

రూఫింగ్ ఇండస్ట్రీ ఏర్పాటు అభినందనీయం

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

పట్టణంలో రేకులు తయారు చేసే రూఫింగ్ ఇండస్ట్రీని ఏర్పాటు చేయడం అభినందనీయమని ఎంపీపీ దూదిపాల రేఖశ్రీధర్ రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని నల్లగొండ రోడ్డు బైపాస్ నందు నూతనంగా నిర్మించి సాయిరాం రూఫింగ్ రేకుల ఇండస్ట్రీస్ ప్రారంభించి మాట్లాడుతూ టెక్నాలజీకి అనుగుణంగా వివిధ రంగులతో కూడినటువంటి రూఫింగ్ రేకులను ప్రజలకు అందుబాటులో తయారు చేయడం సంతోషమని అన్నారు. ప్రజలు ఇలాంటి అవకాశం సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఆయన వెంట కొండమల్లి పిసిఐ ధనుంజయ గౌడ్, ఎస్ఐ రామ్మూర్తి, జెడ్పిటిసి సలహాదారుడు పసునూరి యుగంధర్ రెడ్డి, మాడుగుల యాదగిరి, ఉప సర్పంచ్ గంధం సురేష్, నిర్వాహకులు రవి, జయశంకర్, సురేందర్ తదితరులు ఉన్నారు.

